بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly **BADAR**
**Qadian**

www.akhbarbadrqadian.in

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

సంపుటి 6
సంచిక 28
వార్షిక చందా 575/-రూ॥

**15 జులై, 2021 క్రీ, శ.** **15 వఫా 1400 హి, శ.**

**04 జుల్ హజ్ 1442 హి, ఖ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اَلَمۡ تَعۡلَمۡ اَنَّ اللّٰہَ لَہٗ مُلۡکُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ ؕ یُعَذِّبُ مَنۡ یَّشَآءُ وَیَغۡفِرُ لِمَنۡ یَّشَآءُ ؕ وَاللّٰہُ عَلٰی کُلِّ شَیۡءٍ قَدِیۡرٌ ○

అనువాదం: భూమ్యాకాశముల సార్వభౌమత్వము అల్లాహ్‌దేనని నీవు ఎరుగవా?. ఇష్టము వచ్చిన వానిని అతడు శిక్షించును, ఇష్టము వచ్చిన వానిని అతడు క్షమించును. కోరిన ప్రతి దానిపై అధికారము గలవాడు అల్లాహ్.
( మాయిదా: 41).

అనగా కాంతినివ్వబడిన పవిత్ర ఆత్మలు అల్లాహ్ ఆస్థానం కొరకు వేచియుండగా, సత్కార్యములు వాటిని ఉపరితలంవైపు తీసుకెళ్ళును. అనగా ఎంత అధికముగా సత్కార్యములు చేయుదురో అంత త్వరగా దైవ సన్నిధిని చేరుకొనును.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ నోటితో పలికించిన సూక్తి పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నదను విషయమును గుర్తుంచుకొనవలెను. وَاَوۡصٰنِیۡ بِالصَّلٰوۃِ وَالزَّکٰوۃِ مَا دُمۡتُ حَیًّا ○ وَّبَرًّۢا بِوَالِدَتِیۡ నీ జీవిత తుది శ్వాస వరకు ఆరాధనలు కొనసాగించుము, దానములు చేయుము, మరియు నీ మాతృమూర్తిని సేవించుకొనుము అని అల్లాహ్ ఆదేశించినట్లు హజ్రత్ మసీహ్ తెల్పెను. ఇప్పుడు చెప్పండి ఈ విధులన్నింటిని ఆకాశంపై నెరవేర్చుట సాధ్యమేనా. కావున ఏ వ్యక్తి హజ్రత్ మసీహ్ విషయంలో అతను తన శరీరంతో పాటు ఆకాశంపైకి వెళ్ళినాడని విశ్వసించుతాడో అతడు పైన పేర్కొనిన సూక్తి ప్రకారం ఈ విషయమును కూడ హజ్రత్ మసీహ్ విషయంలో అంగీకరించవలసి యుంటుంది అది ఏమనగా తౌరాత్ మరియు ఇన్‌జీల్‌లో మానవుని కొరకు నిర్దేశించబడిన ఆజ్ఞలన్నియు నేడు కూడ హజ్రత్ మసీహ్ నెరవేర్చవలసి యుంటుంది. వాస్తవానికి ఇది అసాధ్యమైన పని. ఆశ్చర్యకరమైన విషయం ఏమనగా ఒక వైపు అల్లాహ్ తాలా ఓ ఈసా! నీ జీవితమంతయు నీ తల్లి సేవకు అర్పించుము అని ఆదేశిస్తూనే మరో వైపు ఈసా సజీవంగా ఉండగానే అతనిని అతని తల్లి నుండి దూరం చేయడం జరిగినది. అంతేగాక జీవితమంతయు విధి దానము చెల్లించుమని ఆదేశిస్తూనే అతను సజీవంగా ఉండగానే అతనిని విధి దానము చెల్లించలేని, మరియు విధి దానము చెల్లించమని ఇతరులకు కూడ బోధించలేనటువంటి ప్రాంతమునకు తీసుకెళ్ళెను. ప్రార్ధనలు సల్పుము అని హితభోద చేసి, విశ్వాస సమూహాల నుండి దూరం చేసెను. వాస్తవానికి ప్రార్ధనలను పరిపూర్ణం చేయుటకు వారి సహచర్యం తప్పనిసరిగా ఉండవలసినది. ఇలా తీసుకెళ్ళడం వలన జరిగే నష్టాలలో అధికంగా ఆచరణలను వీడడం, మానవ సేవలను నిష్క్రమించడం, మంచిని ప్రోత్సహిస్తు, చెడును నిర్మూలించడం వంటివి కనుమరుగవడం కాకుండ మరేదైన ప్రయోజనం చేకూరినదా ఒకవేళ అతను ఈ 1891 సం॥లు భూమి పైనే ఉన్నచో అతని ఉనికిలో గల అద్భుతములన్నింటితో మానవకోటికి సకల ప్రయేజనములు చేకూరి ఉండేవి. కాని అతను పైకి వెళ్ళడం వలన అతని సమాజం మార్గభ్రష్టులుగా మారడం, ప్రవక్తలు నెరవేర్చవలసిన బాధ్యతలు మరిపింప జేయడంగాక మరే ఫలితము నిచ్చెను.

అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా తెల్పినట్లు ఏ మానవునికి కూడ అన్నపాణీయములు సేవించకున్నను సజీవంగా నుండే శరీరాన్ని ప్రసాదించ లేదు, అను సూక్తిని పరిశీలించినచో మన వ్యతిరేకుల అభిమతం ప్రకారం నేడు కూడ ఈసా ఆకాశంపై అన్నపాణీయములు సేవించుచు, విసర్జనలు చేయు చున్నాడని, అలాగే మానవ నిత్యఅవసరాలు ఉదా॥ దుస్తువులు, పాత్రలు వెం॥ వారి వద్ద కలవని విశ్వసించవలసి యుంటుంది. కాని ఇవన్నియు ఖుర్ఆన్, హాదీస్‌ల ద్వారా నిరూపించగలరా? ఏ మాత్రం సాధ్యం కాదు. చివరికి మన వ్యతిరేకులు ఏ విధముగానైతే వారు ఆకాశంపై జీవనం కొనసాగించుచున్నారో అది మానవ జీవన విధానానికి అతీతమైనదని, భూమిపై నివసిస్తున్న నగటు మానవుని కాలకృత్యాలన్ని వారి నుండి దూరంచేయబడినవి, అంతేగాక వారికి ప్రసాదించిన శరీరం అన్నపాణీయముల సేవనకు, దుస్తువుల సేకరణకు, మలమూత్ర విసర్జణలకు అతీతమైనదనియు, అన్నింటిని మించి భూమిపైగల మానవ శరీరంపై ప్రభావం చూపినట్లు వారికి ప్రసాదించిన శరీరంపై కాలం ఎలాంటి ప్రభావం చూపదని, మరియు వారికి ఏలాంటి ఆజ్ఞనలను పాటించవలసిన అవసరం లేదని సమాధానం ఇచ్చెదరు. అందుకు సమాధానం ఏమనగా ఆ మట్టి శరీరములు ఏనాటి వరకు జీవనంను కల్గియుంటాయె ఆనాటి వరకు ఈ పరికరాల నుండి వేరుచేయబడవని అల్లాహ్ తాలా స్పష్టంగా తెలియ పర్చడం జరిగినది. అల్లాహ్ తాలా తెలిపినట్లు وَمَا جَعَلۡنٰھُمۡ جَسَدًا لَّا یَاۡکُلُوۡنَ الطَّعَامَ తో బహిర్గతమగునది ఏమనగా ఈ సూక్తిలో భాగం అనగా సమస్తం అని అర్ధం. అనగా ఏ ప్రవక్త శరీరం కూడ అన్నపాణీయములు లేకున్నను సజీవంగా నుండునట్లు రూపకల్పన చేయబడలేదు. కాని ఈ సంధర్భములో అన్న పాణీయములతో ముడిపడి ఉన్న అవసరాలన్నింటిని కూడ సూచన ప్రాయంగా తెల్పడం జరిగినది. కావున మరియమ్మ కుమారుడు మసీహ్ ఈ మట్టి శరీరంతో ఆకాశంపైకి వెళ్ళినచో అతను కూడ అన్న అన్న పాణీయములు సేవించడం, మలమూత్ర విసర్జన వంటి అవసరాలు తీర్చుకోవడం కూడ తప్పనిసరై యుండును. ఏందుకనగా దైవ గ్రంధములో అసత్యముండదు. వాస్తవమేమనగా హజ్రత్ మసీహ్ ఈ మట్టి శరీరంతో ఆకాశంపైకి వెళ్ళలేదు, అతని మట్టి శరీరం ఈ నేలలోనే సమాధి చేయబడినది, మరియు వారికి అన్నపాణియాల అవసరం లేని ఒక దివ్యమైన శరీరాన్ని ప్రసాదించడం జరిగినది, పవిత్రులకు ప్రసాదించబడు విధముగా ఆ శరీరంతోనే వారు ఆకాశానికి వెళ్ళారని మీరు సంభోదించినచో, ప్రముఖులారా! దీనినే మరణం అందురు. చివరికి మీరు ఈ విషయాన్ని అంగీకరించారు. అదే విధముగా సత్పుర్షులందరికి వారి మరణం తదుపరి ఒక కాంతిని ప్రసాదించడం జరుగుతుంది, వారు పొందిన ఆ కాంతియే వారి శరీరం వలె మారుతుంది. అప్పుడే వారు దాని ద్వారా ఆకాశం వైపునకు వెళ్ళడం జరుగుతుందనునదే మా అభిమతం కూడ, ఈ విషయమునే అల్లాహ్ ఈ విధముగా సూచించడం జరిగినది.

اِلَیۡہِ یَصۡعَدُ الۡکَلِمُ الطَّیِّبُ وَالۡعَمَلُ الصَّالِحُ یَرۡفَعُہٗ అనగా కాంతినివ్వబడిన పవిత్ర ఆత్మలు అల్లాహ్ ఆస్థానం కొరకు వేచియుండగా, సత్కార్యములు వాటిని ఉపరితలంవైపు తీసుకెళ్ళును. అనగా ఎంత అధికముగా సత్కార్యములు చేయుదురో అంత త్వరగా దైవ సన్నిధిని చేరుకొనును.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

**మృతుడి మంచి గుణాలను గుర్తుచేసుకోవడం:-**

❖ హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు: ప్రజలు ఒక మృత దేహం ప్రక్క నుండి వెళ్ళుచు మృతుడి మంచితనం ను గూర్చి మాట్లాడుకోసాగారు. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "తప్పకుండా లభించును " అని అన్నారు. ఆ తరువాత మరొక మృతదేహం ప్రక్కనుండి వెళ్ళుచూ అతనిగూర్చి చెడుగామాట్లాడు కోసాగారు. (దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం) తప్పకుండా లభించును అని అన్నారు. అందుకు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి తప్పకుండా ఏమి లభిస్తుంది? అని ప్రశ్నించారు. అప్పుడు హుజూర్ (స) ఎవరినైతే మీరు పొగిడారో అతనికి తప్పకుండా స్వర్గం లభించును, ఎవరిని గూర్చి మీరు చెడుగా మాట్లాడినారో అతనికి తప్పకుండా నరకం లభించును. ఈ భూమండలంపై మీరు అల్లాహ్ సాక్షులు అని సమాధానం ఇచ్చారు.

❖ హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: ఒక యూద మహిళ వారి వద్దకు వచ్చింది. ఆపై సమాధి శిక్షలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అందుకు ఆయిషా రజి అల్లాహ్ తాలా మిమ్ములను సమాధి శిక్షల నుండి కాపాడును గాకా! అని దుఆ చేశారు. హజ్రత్ ఆయిషా రజి ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సమాధి శిక్షలను గూర్చి అడిగి తెలుసుకోగా, హుజూర్ (స) అవును సమాధి శిక్షలు ఉంటాయని తెలిపారు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెలిపారు: ఆ తరువాత నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రతి నమాజ్‌లో సమాధి శిక్షల నుండి రక్షించమని దుఆ చేసేవారు. ఘుందర్ తన కథనములో సమాధి శిక్షలు వాస్తవమే అనే పదాలను అధికముగా పేర్కొన్నారు.
(సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్ సంపుటి 2, ప్రచురణ 2006, ఖాదియాన్).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ప్రస్తుతం హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హు ప్రస్తావన కొనసాగుచున్నది. హజ్రత్ అబూబకర్ మృతి చెందు సమయం ఆసన్నమైనప్పుడు హజ్రత్ అబూబకర్ హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌ను పిలిపించారు. ఆపై ఉమర్‌ను గూర్చి మీ అభిప్రాయమేమిటో నాకు తెలుపండి అని కోరినారు. అందుకు వారు అనగా హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఇలా విన్నవించు కున్నారు. ఓ దైవ సందేశహరుని ఉత్తరాధికారి! దేవుని ప్రమాణం. హజ్రత్ ఉమర్‌ను గూర్చి మీరు ఏ అభిప్రాయాన్ని కల్గియున్నారో అంతకు మించిన గొప్పవారు. కాని స్వాభావికముగా మాత్రం కొంచం కఠినముగా ఉంటారు.

హజ్రత్ అబూబకర్ వీలునామను హజ్రత్ ఉస్మాన్ రజి వ్రాసారు. కాని మధ్యలోనే హజ్రత్ అబూబకర్ స్పృహతప్పిపడిపోయారు. హజ్రత్ ఉస్మాన్ మాత్రం ఉమర్ అని పేరును వ్రాసారు. హజ్రత్ అబూబకర్ స్పృహలోకి రాగానే మీరు ఎవరి పేరును వ్రాసారు అని అడిగి తెలుసుకున్నారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ ఉమర్ పేరును అని తెలిపారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ నేను ఎవరి పేరునైతే వ్రాయించాలనుకున్నానో వారి పేరునే నీవు వ్రాసావు. ఒకవేళ నీవు నీ పేరును వ్రాసుకున్న కూడ ఖిలాఫత్ కొరకు నీవు కూడ అర్హుడవే అని అన్నారు.

హజ్రత్ ఉమర్ కోపంను గూర్చి ఒకసారి ప్రస్తావన వచ్చింది. ఎవరో ఒకరు వారిని మీరు ఇస్లాంను స్వీకరించుటకు ముందు చాలా కోపాన్ని ప్రదర్శించేవారు కదా? అని ప్రశ్నించగా, అందుకు హజ్రత్ ఉమర్ నేడు కూడ ఆ కోపం ఉన్నది. కాని అప్పుడు అవసరానికి అనుగుణముగా కాకుండా ఉపయోగించేవాడిని, నేడు అవసరాన్ని దృష్టియందుంచుకొని ఉపయోగిస్తున్నాను అని సమాధానం ఇచ్చారు.

హజ్రత్ ఉమర్ ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత మెంబర్‌పై నిలబడి ఇలా ప్రసంగించారు. నేను కొన్ని వ్యాఖ్యాలు పలుకుతున్నాను, మీరు ఆమీన్ పలకండి అని అన్నారు. హజ్రత్ ఉమర్ ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత పలికిన మొదటి పదాలు ఇవి.

ముసల్మానుల అభివృద్ధి కొరకు కావలసిన అన్ని బాధ్యతలను నెరవేర్చినారని ప్రశంసలతో ముంచెత్తుతారు. కాని హజ్రత్ ఉమర్ పరిస్థితిని చూసినచో వారు వేలాది పనులు చేపట్టినప్పటికి, వేలాది త్యాగములు అర్పించినప్పటికి, వేలాది ఇబ్బందులను ఓర్పుతో భరించినప్పటికి వారి కళ్ళ ముందు ఎల్లప్పుడు ఇన్నల్లాహ యఅమురుకుం అన్ తువద్దూల్ అమానాతి ఇలా అహ్‌లిహా మరియు వ ఇజా హకమ్‌తుం బైనన్నాసి అన్ తహ్‌కుమూ బిల్ అద్‌లి అనే సూక్తులు కదలాడుచుండేవి. అనగా ఎప్పుడైన మిమ్ములను దేవుని ఏదేని కార్యము కొరకు నియమించినప్పుడు మీ దేశ ప్రజలు, మీ సోదరులు, తమను పరిపాలించడం కోసం మిమ్ములను అధికారిగా ఎన్నుకున్నప్పుడు మీరు న్యాయబద్ధముగా వ్యవహరించడం మీ ప్రధాన బాధ్యత. పైగా మీ శక్తిసామర్థ్యములు, మీ తెలివి తేటలను మీ సమాజ అభివృద్ధి కొరకు వెచ్చించవలెను.

ఒకసారి యెమెన్ నుండి కొన్ని వస్త్రములు అనగా దుస్తులు వచ్చెను. వాటిని వారు అనుచరుల కుమారులలో పంచిపెట్టిరి. వారిద్దరికి ఏమియును ఇవ్వలేదు. వారిద్దరి స్థాయికి తగ్గట్లు వాటిలో ఏమియును లేదని వారు తెలిపి వారిద్దరికి తగ్గట్లు పంపవలెనని యెమెన్ ఉపాధ్యక్షునికి సందేశము పంపిరి.

ఈ ప్రస్తావన ఇన్‌షాఅల్లాహ్ ఇంకా కొనసాగును. ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావించి నమాజ్ తర్వాత వారి జనాజ నమాజ్ చదివించదలచితిని. వీరిలో మొదటి ప్రస్తావన ఫైజ్ అహ్మద్ గుజ్రాతి దర్వేష్ నాజిర్ బైతుల్ మాల్ గారి భార్య సుహైలహ్ మహ్‌బూబ్ గారిది. ఈ సుహైలహ్ గారు 90 సంIIల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.

అల్లాహ్ తఆలా ఈ మృతులందరితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారి సంతానమును కూడ జమాఅత్‌తో జోడించి వుంచుగాక! వారి భావి తరాల కొరకు వారి పెద్దల దుఆలు ఆమోదించబడుగాక! నేనింతకు ముందు చెప్పినట్లు నమాజ్ తర్వాత అంత్యక్రియ ప్రార్థన (నమాజ్ జనాజ) చదివింతును.

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 18 జూన్ 2021, ( 18 ఎహ్‌సాన్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ. اَلرَّحْمٰنِ الرَّحِيمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

ప్రస్తుతం హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హు ప్రస్తావన కొనసాగుచున్నది. హజ్రత్ అబూబకర్ మృతి చెందు సమయం ఆసన్నమైనప్పుడు హజ్రత్ అబూబకర్ హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌ను పిలిపించారు. ఆపై ఉమర్‌ను గూర్చి మీ అభిప్రాయమేమిటో నాకు తెలుపండి అని కోరినారు. అందుకు వారు అనగా హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ఇలా విన్నవించు కున్నారు. ఓ దైవ సందేశహరుని ఉత్తరాధికారి! దేవుని ప్రమాణం. హజ్రత్ ఉమర్‌ను గూర్చి మీరు ఏ అభిప్రాయాన్ని కల్గియున్నారో అంతకు మించిన గొప్పవారు. కాని స్వాభావికముగా మాత్రం కొంచం కఠినముగా ఉంటారు. అందుకు హజ్రత్ అబూబకర్ వారితో ఇలా అన్నారు. వారు ఇంత కఠినముగా ఎందుకు ఉంటారనగా, నాలో వారు మృదుత్వాన్ని చూస్తున్నారు. ఒకవేళ వారికి నాయకత్వపు బాధ్యతను అప్పగించినచో వారిలో ఉన్నటువంటి ఇలాంటి చిన్న చిన్న విషయాలన్నింటిని వారు పూర్తిగా వదిలివేస్తారు. ఎందుకనగా నేను ఎవరితోనైన కఠినముగా వ్యవహరించినచో అట్టి వ్యక్తితో మృదువుగా వ్యవహరించమని హజ్రత్ ఉమర్ నాకు సలహా ఇస్తుంటారు. మరొకరిపై నేను సున్నితత్వంతో వ్యవహరించినచో అట్టి వ్యక్తితో కఠినముగా వ్యవహరించమని మరల వారు నాకు సలహా ఇస్తుంటారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్‌ను పిలిపిస్తారు. వారిని కూడ హజ్రత్ ఉమర్‌ను గూర్చి అభిప్రాయమును తెల్పమని కోరుతారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి వారి అంతరంగికము వారి బాహ్యముకన్న ఎంతో గొప్పది. వారి అంతటి గొప్పవ్యక్తి మాలో మరెవరు లేరు అని తమ అభిప్రాయాన్ని తెలిపారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ ఆ ఇరువురు అనుచరులతో ఇలా అన్నారు: నేను మీతో చర్చించిన ఈ విషయాన్ని గూర్చి ఎవరికి తెలియజేయకండి. ఒకవేళ నేను ఉమర్‌ను కాకుండా మరొకరి వైపు చూసినచో అప్పుడు కేవలం ఉస్మాన్‌యే కనిపించును. అనగా వారి దృష్టిలో ఈ ఇరువురు అనుచరులు చాలా గొప్పవారు, ఖిలాఫత్ కొరకు అర్హులుగా కనిపిస్తున్నారు. ఆ ఇరువురు మీకు ఏ విషయంలో ఎలాంటి లోటుపాటు జరుగకుండా చూసుకుంటారు. ఇక నేను కోరుకునేదేమనగా, నేను ఈ బాధ్యత నుండి తప్పుకోవాలని, మీ పూర్వీకులలో కలిసిపోవాలనని చూస్తున్నాను. హజ్రత్ అబూబకర్ అనారోగ్యముతో ఉన్నప్పుడు హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ హజ్రత్ అబూబకర్ వద్దకు వచ్చారు. ఆపై వారు హజ్రత్

అబూబకర్‌తో ఇలా అన్నారు. మీరు హజ్రత్ ఉమర్‌ను ప్రజలకు ఖలీఫాగా నియమించారు. కాని మీరు ఉండగానే మీ ముందే వారు ప్రజలతో ఎలా వ్యవహరించారో అది కూడ చూశారు. ఒకవేళ వారు ఖలీఫాగా నియమించబడినచో పరిస్థితి ఎలా ఉంటుందో ?. మీరు మాత్రం మీ సంరక్షకుడిని కలుసుకుంటారు, మీ పరిపాలన గూర్చి మీరు ప్రశ్నించబడుదురు. అందుకు హజ్రత్ అబూబకర్ నన్ను కూర్చోబెట్టుము అని వారితో అన్నారు. కావున వారు సహాయంగా ఉంటూ హజ్రత్ అబూబకర్‌ను కూర్చోబెట్టారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ వారితో ఇలా అన్నారు: నీవు నన్ను అల్లాహ్ తాలా పేరుతో భయపెట్టు చున్నావా?. నేను నా దేవున్ని కలిసినప్పుడు అతడు నన్ను తప్పకుండా ప్రశ్నిస్తాడు. అప్పుడు నేను ఓ దేవుడా! నేను నీ దాసులందరిలో ఉత్తముడిని నీ దాసులకు ఖలీఫాగా నియమించాను అని సమాధానం ఇస్తాను. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ హజ్రత్ ఉమర్‌ను గూర్చిన వీలునామ వ్రాయించడానికి హజ్రత్ ఉస్మాన్‌ను ఒంటరిగా రమ్మని పిలిపించారు. ఆపై ఇలా వ్రాయించారు: బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం. ముసల్మానులందరికి అబూబకర్ బిన్ అబుల్ ఖహాఫ వ్రాయిస్తున్న వీలునామ ఇది. ఇది వ్రాయించగానే వారు స్పృహ తప్పి పడిపోయారు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ గారు తమ వైపు నుండి నేను మీ కొరకు ఉమర్ బిన్ ఖత్తాబ్‌ను ఖలీఫాగా నియమిస్తున్నాను, నీను మీకు మంచి చేయుటలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని చూపలేదు అని వ్రాసారు. అంతలోనే హజ్రత్ అబూబకర్ స్పృహలోకి వచ్చారు. ఆపై నీవు ఏమి వ్రాసావో నాకు చదివి వినిపించుము అని అన్నారు. హజ్రత్ ఉస్మాన్ చదివి వినిపించారు. అందుకు హజ్రత్ అబూబకర్ అల్లాహ్ అక్బర్ అని పలికారు. ఆపై ఇలా అన్నారు. నీవు భయపడ్డావని నేను అనుకున్నాను. ఒకవేళ నేను ఈ స్పృహతప్పిన స్థితిలోనే మృతి చెందినచో ప్రజలలో భేదాభిప్రాయాలు ఎక్కడ వస్తాయో అని భావించాను. అందుకు హజ్రత్ ఉ స్మాన్ మీరు చెప్పినది నిజమే కదా! అని అన్నారు. అందుకు హజ్రత్ అబూబకర్ మరల ఇలా అన్నారు. అల్లాహ్ తాలా మీకు ఇస్లాం మరియు ముసల్మానుల వైపు నుండి ఉత్తమ ప్రతిఫలమును అందించుగాకా!.

(అల్ కామిల్ ఫి త్తారీఖ్ లి ఇబ్నే కసీర్ సంపుటి 2, పుట 272-273, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ లిబ్నాన్ 2003)

అనగా హజ్రత్ ఉస్మాన్ తమ వైపు నుండి హజ్రత్ ఉమర్ ఖలీఫా అని వ్రాసినా కూడ హజ్రత్ అబూబకర్ ఎలాంటి అభ్యంతరాన్ని తెలుపలేదు. తబ్రీలో ఈ విధముగా వ్రాసియున్నది: ముహమ్మద్ బిన్ ఇబ్రాహీం బిన్ హారిస్ ఈ విధముగా పేర్కొన్నారు. హజ్రత్ అబూబకర్ హజ్రత్ ఉస్మాన్‌ను ఒంటరిగా పిలిచారు. ఆపై ఇలా ఆదేశించారు. బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం. ఈ వాగ్దాన పత్రము అబూబకర్ బిన్ అబూఖాఫా వైపు నుండి ముసల్మానులందరికి వ్రాయించునదేమనగా, అమ్మాబఅదు ఫౌవూజ్ మరల కథకుడు ఇలా పేర్కొన్నాడు. అంతలోనే అబూబకర్ స్పృహతప్పి పడిపోయారు. ఆ తరువాత ఇంతకు ముందు పేర్కొన్నట్లుగా మరల స్పృహలోకి వచ్చారు, హజ్రత్ అబూబకర్ మరల ఆయా పదాలనే ఉచ్చరించారు, ఆపై ఏమి వ్రాసావో చదివి వినిపించుము అని హజ్రత్ ఉస్మాన్‌తో అన్నారు. హజ్రత్ ఉస్మాన్ వాటిని చిదివి వినిపించగానే, ముందుగా తెల్పినట్లుగా హజ్రత్ అబూబకర్ అల్లాహ్ అక్బర్ అని పలికారు. ఆపై మరల హజ్రత్ అబూబకర్ ఇలా తెలిపారు: నీవు ఈ పదాలు వ్రాసినందుకు అల్లాహ్ తాలా ఇస్లాం మరియు ముసల్మానుల వైపు నుండి నీకు ప్రతిఫలమును అందించుగాకా!. హజ్రత్ అబూబకర్ ఆ వ్రాతపూర్వక లేఖనమును ఏకీభవించారు, అందులో ఎలాంటి మార్పులు చేయలేదు. (తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 353, హిజ్రి 13 వ సం॥. జికర్ ఇస్తఖ్లాఫ్ ఉమర్ బిన్ ఖత్తాబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ 1987)

మరొక కథనములో ఇలా గలదు: హజ్రత్ అబూబకర్ హజ్రత్ ఉ స్మాన్ రజిను పిలిపించారు. నా తరువాత ఖలీఫా కొరకు ఎవరైన ఒకరి పేరును ప్రస్తావించుము అని కోరారు. దేవుని ప్రమాణం నా దృష్టిలో మీరు సలహాదారుడి అర్హతను కల్గియున్నారు. అందుకు ఉస్మాన్ హజ్రత్ ఉమర్ పేరును ప్రస్తావించారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ అలాగైనచో వ్రాయుము అని అదేశించారు, అందుకు హజ్రత్ ఉస్మాన్ ఉమర్ పేరు వరకు వ్రాస్తుండగానే హజ్రత్ అబూబకర్ స్పృహ తప్పిపడిపోయారు. కొద్ది సేపటి తరువాత స్పృహ వచ్చినది. అప్పుడు మరల వారు ఉమర్ పేరును వ్రాయుము అని ఆదేశించారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ వీలునామను హజ్రత్ ఉస్మాన్ రజి వ్రాసారు. కాని మధ్యలోనే హజ్రత్ అబూబకర్ స్పృహతప్పిపడిపోయారు. హజ్రత్ ఉస్మాన్ మాత్రం ఉమర్ అని పేరును వ్రాసారు. హజ్రత్ అబూబకర్ స్పృహలోకి రాగానే మీరు ఎవరి పేరును వ్రాసారు అని అడిగి తెలుసుకున్నారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ ఉమర్ పేరును అని తెలిపారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ నేను ఎవరి పేరునైతే వ్రాయించాలనుకున్నానో వారి పేరునే నీవు వ్రాసావు. ఒకవేళ నీవు నీ పేరును వ్రాసుకున్న కూడ ఖిలాఫత్ కొరకు నీవు కూడ అర్హుడవే అని అన్నారు. (సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్, పుట 44-45.... అల్ మత్బుఅతు మిస్రియ అల్ అజ్హర్)

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ అబూబకర్ అనారోగ్యానికి గురైనప్పుడు వారు హజ్రత్ అలీ, హజ్రత్ ఉస్మాన్ మరియు ముహాజిర్ మరియు అన్సార్‌లకు చెందిన కొంత మంది అనుచరులను పిలిపించుకున్నారు. ఆపై వారితో ఇలా అన్నారు: చూడండి! నా క్షణాలు దగ్గరపడుచున్నాయి. మీరు కూడ నా స్థితిని చూస్తున్నారు. కాని మీకు మంచి చెడులను వివరించడానికి మీపై ఎవరు కూడ నాయకులు లేరు. కావున మీరు కోరుకున్నచో మీలో నుండి ఒకరిని ఖలీఫాగా ఎన్నుకోండి. ఒకవేళ మీరు సుముఖతను చూపినచో మీ కొరకు నేనైన ఖలీఫాను ఎన్నుకుంటాను. అందుకు వారు మీరే ఎన్నుకోండి అని ఏకాభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ హజ్రత్ ఉస్మాన్‌తో వ్రాయుము అని ఆదేశించారు. ఇది అబూబకర్ బిన్ అబూఖహాఫా ఈ ప్రపంచం నుండి వెళ్ళుతూ వ్రాయిస్తున్న చివరి వీలునామ. పరలోకంలో ప్రవేశిస్తూ వ్రాయిస్తున్న మొదటి వీలునామ. అచట మోసగాళ్ళు ప్రాయశ్చిత్తం చేసుకుంటారు, అవిశ్వాసులు విశ్వసించుతారు. అబద్ధీకుడు సత్యము పలుకును. వారు చేయు వాగ్దానమేమనగా, అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవము లేదు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని దాసుడు, అతని సందేశహరులు. ఇప్పుడు నేను ఖలీఫాను ప్రతిపాదిస్తున్నాను. ఇక్కడి వరకు వ్రాయించగానే హజ్రత్ అబూబకర్ స్పృహతప్పిపడిపోయారు. కాని హజ్రత్ ఉస్మాన్ తానంతట తానే ఉమర్ బిన్ ఖత్తాబ్ అని వ్రాసారు. స్పృహలోకి వచ్చిన తరువాత నీవు ఏమైన వ్రాసావా? అని హజ్రత్ అబూబకర్ ప్రశ్నించగా, హజ్రత్ ఉస్మాన్ అవును, నేను ఉమర్ బిన్ ఖత్తాబ్ పేరును వ్రాసాను అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ అబూబకర్ మరల ఇలా అన్నారు: అల్లాహ్ నిన్ను కరుణించుగాకా! ఒకవేళ నీవు నీ పేరును వ్రాసుకున్న కూడ ఖిలాపత్‌కు నీవు కూడ అర్హుడవే. కావున వ్రాస్తూనే ఉండుము. నేను నా తరువాత మీ కొరకు ఉమర్ బిన్ ఖత్తాబ్‌ను ఖలీఫాగా నియమిస్తున్నాను. వారినే నేను మీ శ్రేయోభిలాషిగా భావిస్తున్నాను. (సహి తారీఖే తబ్రీ, సంపుటి 3, పుట 126, ..... దార్ ఇబ్నే కసీర్ దిమిష్కక్ 2007).

వీలునామ పూర్తిగా వ్రాసిన తరువాత హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా అన్నారు. ఈ వీలునామను ప్రజల ముందు చదివి వినిపించండి. కావున హజ్రత్ ఉస్మాన్ ప్రజలను ప్రోగుచేశారు, ఆపై వారు తమ స్వతంత్ర బానిస చేతికి ఆ వీలునామ సందేశాన్ని ఇచ్చి పంపించారు. ఆ సమయంలో వారితో హజ్రత్ ఉమర్ కూడ ఉన్నారు. హజ్రత్ ఉమర్ ప్రజలతో మీరు నిశబ్ధంగా ఉండండి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా ఆదేశాన్ని శ్రద్ధగా వినండి, ఎందుకనగా వారు మీకు లాభము చేకూర్చుటలో ఎలాంటి లోటు చేయలేదు అని నచ్చజెప్పగా, ప్రజలు మౌనంగా కూర్చిండిపోయారు. అప్పుడు వారి ముందు వీలునామ చదివి వినిపించడం జరిగింది. అప్పుడు వారు ఆ వీలునామను విన్నారు, విధేయతను ప్రదర్శించారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ ప్రజలను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. మీ కొరకు నేను ఖలీఫాగా నియమించిన వ్యక్తి పట్ల మీరు అభిష్టాన్ని వ్యక్తపర్చుతున్నారా?. ఎందునగా నేను నా బంధువులలో ఎవరిని కూడ ఖలీఫాగా నియమించలేదు. నేను మీ కొరకు ఉమర్‌ను ఖలీఫాగా నియమించాను. కావున మీరు వారి ఆదేశాలను వినండి, విధేయతను చూపండి. దేవుని

ప్రమాణం! ఖలీఫాను నియమించు విషయంలో నేను సలహాలు సంప్రదింపులు జరపడంలో ఎలాంటి లోటును చేయలేదు. అందుకు ప్రజలు మేము విన్నాము, విధేయతను ప్రదర్శిస్తున్నాము అని సమాధానం ఇచ్చారు. ఆపై హజ్రత్ అబూబకర్ హజ్రత్ ఉమర్‌ను పిలిపించి ఇలా అన్నారు: నేను నిన్ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులపై ఖలీఫాగా నియమించాను. ఆపై వారు హజ్రత్ ఉమర్‌ను దైవభీతిని పెంచుకోవాలని సూచించారు. ఆపై ఇలా అన్నారు: ఓ ఉమర్! నిశ్చయముగా దేవుని హక్కులు కొన్ని గలవు. అవి రాత్రివేళలోనే పూర్తి గావించబడుతాయి. వాటిలో కొన్నింటిని అతడు పగటి వేళ స్వీకరించడు. మరికొన్ని హక్కులు పగటి వేళలకు చెందినవి గలవు. వాటిని అతడు రాత్రి వేళలో స్వీకరించడు. ఫర్జ్ హక్కులను పూర్తి చేయనంత వరకు అతడు నవాఫిల్‌ను స్వీకరించడు. ఓ ఉమర్! ఎవరైతే సత్యాన్ని అనుసరిస్తారో, ఎవరి త్రాసుపళ్ళము బరువుగా ఉంటుందో ప్రళయ దినమున కూడ వారి త్రాసు పళ్ళమే బరువుగా ఉంటుందనే విషయం నీకు తెలియదా!. సత్యాన్ని అనుసరించువారి త్రాసు పళ్ళమే ప్రళయ దినముగా బరువుగా ఉంటుంది. మరల వారు ఇలా తెలిపారు: బరువుగా ఉన్న వస్తువునే త్రాసుపళ్ళెములో తూకం వేయడం జరుగుతుంది. ఓ ఉమర్! ఎవరి త్రాసు పళ్ళేము ప్రళయ దినమున తెలికగా ఉంటుందో వారి త్రాసు పళ్ళేము ఈ ప్రపంచంలో కూడ తెలికగానే ఉంటుంది. వారు అసత్యాన్ని అనుసరించినందుకే వారి పళ్ళెము తెలికగా ఉంటుంది. అనగా వారు సత్యాన్ని అనుసరించరు. సత్కార్యములు చేయరు. అందుకే ప్రళయ దినమున వారి త్రాసు పళ్ళెము తెలికగా ఉంటుంది. త్రాసు పళ్ళెములో ఎప్పుడు అసత్యాన్ని తూకం వేసిన కూడ అది తెలికగానే ఉంటుంది. ఓ ఉమర్! నీవు చూడడం లేదా! మృదుత్వంను కల్గిన సూక్తులు, కఠినత్వం గల సూక్తులతో అవతరించలేదా!, కఠినత్వం గల సూక్తులు, మృదుత్వం గల సూక్తులతో అవతరించలేదా!. తద్వారా విశ్వాసులు అభిష్టమును కల్గినవారుగా, భయపెట్టు వారిగా మారవలెను. ఒకవైపు సత్కార్యపు గుణాన్ని అలవర్చుకుంటూ మరోవైపు దైవభీతిని కల్గి ఉండాలి. వారిలో అల్లాహ్ తాలాతో అనుబంధము లేని ఆకాంక్ష ఉండకూడదు. తన హస్తాల ద్వారా సంభవించు విషయాలను గూర్చి వారు భయపడకూడదు. ఓ ఉమర్! అల్లాహ్ తాలా నరకవాసులను గూర్చి వారి పనుల వలనే ప్రస్తావించిన విషయం నీకు తెలియదా!. కావున నీవు వారిని గూర్చి ప్రస్తావించుచున్నప్పుడు ఎంతో నమ్మకముగా నీవు వారిలోని వాడవు కాదని చెప్పుము. అల్లాహ్ తాలా స్వర్గానికి చెందిన వారిని గూర్చి కేవలం వారి సత్కార్యముల వలనే ప్రస్తావించాడు. ఎందుకనగా అల్లాహ్ తాలా వారి తప్పిదాలను క్షమించివేశాడు. కావున నీవు వారిని గూర్చి ప్రస్తావించునప్పుడు నిశ్చయముగా నా ఆచరణలు కూడ వారిని పోలినట్లుగానే ఉన్నాయని తెల్పుము. (అల్ కామిల్ ఫి త్తారీఖ్ లి ఇబ్నే అసీర్, సంపుటి 2, పుట 273-274, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2003) మీ మనస్సును కూడ అడుగుము.

హజ్రత్ అబూబకర్ మరణ క్షణాలు సమీపించినప్పుడు మరల వారు ఇలా తెలిపారు: మన వద్ద ఉన్నటు వంటి ముసల్మానుల సంపదను వారికి తిరిగి ఇచ్చివేయుము. వారి సంపదలో నుండి నేను ఏ మాత్రం తీసుకోదలుచుకోలేదు. నేను నా అహార ఖర్చుల కోసం బైతుల్‌మాల్ నుండి తీసుకున్న ధనమునకు బదులుగా నా ఫలాన ఫలాన ఆస్తులను ముసల్మానులలో పంచిపెట్టుము. ఆ తరువాత వారి సంపద, ఒంటెలు, ఖడ్గాలు, ఖడ్గాలను పదును పెట్టు యంత్రాలు, ఆయా కార్మికులను మరియు 500ల దిర్హముల విలువ చేయు ఒక దుప్పటిని హజ్రత్ ఉమర్‌కు అప్పగించారు. హజ్రత్ ఉమర్ ఆ సామాగ్రి మొత్తాన్ని తీసుకున్న తరువాత వాటిని చూస్తూ ఇలా అన్నారు. హజ్రత్ అబూబకర్ తమ తరువాత వారిని కష్టాలలో పడవేశారు అని అన్నారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 143, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి ఇలా తెలిపారు: ఒకరు హజ్రత్ ఉమర్‌తో మూర్ఖత్వపు కాలంలో మీలో ఉన్నటు వంటి పౌరుషం నేడు కనిపించడం లేదు కదా? అని అడుగగా, అందుకు హజ్రత్ ఉమర్ నా ఆ పౌరుషం ఉన్నది కాని, దానిని ఇప్పుడు అవిశ్వాసులపై చూపిస్తున్నాను అని సమాధానం ఇచ్చారు. (హఖాయఖుల్ ఫుర్ఖాన్, సంపుటి 1, పుట 206).

కొందరు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హును కలిసి మీరు మీ తరువాత హజ్రత్ ఉమర్‌ను ఖలీఫాగా నియమించారు. ఇది చాలా ఆశ్చర్యముగా ఉన్నది. ఎందుకనగా వారికి చాలా కోపం ఉంటుంది కదా! అని అడిగారు. అందుకు హజ్రత్ అబూబకర్ నేను ఉన్నంత వరకే అతని కోపం తన ప్రతాపంను చూపిస్తుంది. నేను లేని రోజున వారు శాంతివంతులుగా మారిపోతుంటారు అని సమాధానం ఇచ్చారు. (అన్వారే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 3, పుట 151).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ ఉమర్ రజిను గూర్చి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ కోపంను గూర్చి ఒకసారి ప్రస్తావన వచ్చింది. ఎవరో ఒకరు వారిని మీరు ఇస్లాంను స్వీకరించుటకు ముందు చాలా కోపాన్ని ప్రదర్శించేవారు కదా? అని ప్రశ్నించగా, అందుకు హజ్రత్ ఉమర్ నేడు కూడ ఆ కోపం ఉన్నది. కాని అప్పుడు అవసరానికి అనుగుణముగా కాకుండా ఉపయోగించేవాడిని, నేడు అవసరాన్ని దృష్టియందుంచుకొని ఉపయోగిస్తున్నాను అని సమాధానం ఇచ్చారు. (అహ్మది అవుర్ ఘైర్ అహ్మదీ మే క్యా ఫర్ఖ్ హై?, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 487)

జామిఅ బిన్ షిద్దాద్ తన సమీప బంధువును ఆధారం చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ తెల్పుచుండగా నేను ఇలా విన్నాను. ఓ అల్లాహ్! నేను బలహీనుడిని, నీవే నన్ను శక్తివంతుడిని చేయుము. నేను చాలా కఠిన స్వభావాన్ని కల్గియున్నాను, నీవే నన్ను సున్నిత స్వభావం గలవాడిగా తీర్చిదిద్దుము. నేను పిసినారిని, కావున నీవే నన్ను ధానధర్మాలు చేయువాడిగా మల్చుము అని దుఆ చేశారు.

హజ్రత్ ఉమర్ రజి ఖలీఫాగా నియమితులైన తరువాత చేసిన మొదటి ప్రసంగంను గూర్చిన కథనాలు ఈ విధముగా ఉన్నాయి. ఒక కథనములో ఈ విధముగా గలదు: హమీద్ బిన్ హిలాల్ ఇలా తెల్పుచున్నారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ మృతిచెందిన సమయంలో అక్కడ ఉన్న వారిలో ఒకరు మాతో ఇలా అన్నారు: హజ్రత్ ఉమర్ హజ్రత్ అబూబకర్‌ను సమాధి చేసిన తరువాత, వారు తమ స్వహస్తాలతో సమాధిపై గల మట్టిని సమానం చేసి, మరొక చోట నిలబడి ఇలా అన్నారు. నిశ్చయముగా అల్లాహ్ తాలా మీ ద్వారా నన్ను మరియు నా ద్వారా మిమ్ములను పరీక్షిస్తున్నాడు. అతడు నా ఇరువురు మిత్రుల తర్వాత నన్ను మీపై నాయకున్ని చేశాడు. దేవుని ప్రమాణం మీ ఏ సమస్య అయినా నా ముందు ప్రవేశపెట్టబడినచో దానిని నేను తప్ప మరెవరు కూడ పరిష్కారం చేయలేరు. ఒకవేళ ఆ సమస్య నా నుండి దూరపు ప్రాంతాలకు చెందినదైనచో వారి కొరకు నేను న్యాసవంతులను, విజ్ఞానవంతులను నియమించెదను. అనగా ప్రతినిధులను నియమించెదను. వారు మీ పర్యవేక్షణ బాధ్యతలను చూసుకుంటారు. మీ సమస్యను పరిష్కరిస్తుంటారు. ఒకవేళ ప్రజలు మంచిగా నడుచుకున్నచో నేను కూడ వారితో మంచిగానే వ్యవహరిస్తాను. ఒకవేళ వారు చెడుగా వ్యవహరించినచో నేను వారిని శిక్షించెదను.

హసన్ ఇలా తెలిపారు: నా దృష్టిలో హజ్రత్ ఉమర్ రజి గారి మొదటి ప్రసంగం ఇలా గలదు: ముందుగా అల్లాహ్ తాలాను స్తుతించారు. ఆ తరువాత ఇలా ప్రసంగించారు. మీ ద్వారా నేను పరీక్షించబడు చున్నాను. మీరు నా ద్వారా పరీక్షించబడుచున్నారు. నా ఇరువురు మిత్రులు నన్ను మీ కోసం వదిలి వెళ్ళారు. కావున ఒకవేళ ఏదేని సమస్య నా ముందుకు వచ్చినచో నేను దానిని పరిష్కరించెదను ఏదేని సమస్య సుదూర ప్రాంతాలకు చెందినదైనచో దాని పరిష్కారము కొరకు సమర్థవంతమైన మరియు న్యాసవంతులైన వారిని నియమించెదను. మంచిగా నడుచుకొనువారితో మేము కూడ మంచిగానే వ్యవహరిస్తాము. ఒకవేళ ఎవరైన చెడు తలపెట్టుటకు ప్రయత్నించినచో వారిని మేము శిక్షిస్తాము. అల్లాహ్ తాలా మిమ్ములను, మమ్ములను మన్నించుగాకా!.

జామిఆ బిన్ షద్దాద్ తమ తండ్రిని ఆధారము చేసుకొని ఇలా తెల్పినారు: హజ్రత్ ఉమర్ మెంబర్‌పై నిలబడి మొదటి ప్రసంగంను ఇలా ఇచ్చారు: అల్లాహుమ్మా ఇన్ని షదీదున్ ఫలయ్యిని వ ఇన్ని జయీఫున్ ఫఖవ్విని వ ఇన్ని బఖీలున్ ఫసఖ్ఖిని అనగా ఓ అల్లాహ్! నేను కఠిన స్వభావంను గలవాడిని, నీవే నన్ను సున్నిత స్వభావం గలవాడిగా మార్చుము, నేను బలహీనుడిని, నీవే నాకు బలాన్ని చేకూర్చుము. నేను చాలా పిసినారిని, కావున నీవే నన్ను దాన

ధర్మాలు చేయువాడినిగా చేయుము. (అత్తబ్బాతుల్‌కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 208,....... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

జామిఅ బిన్ షద్దాద్ తమ తండ్రిని ఆధారము చేసుకొని ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత మెంబర్‌పై నిలబడి ఇలా ప్రసంగించారు. నేను కొన్ని వ్యాఖ్యాలు పలుకుతున్నాను, మీరు ఆమీన్ పలకండి అని అన్నారు. హజ్రత్ ఉమర్ ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత పలికిన మొదటి పదాలు ఇవి.

హుసేన్ మోరి ఈ విధముగా తెలిపారు: హజ్రత్ ఉమర్ ఇలా తెలిపారు: అరబ్‌ల ఉదాహరణ ఒంటెలను పోలినట్లు ఉంటుంది. అది తన నాయకుడిని అనుసరిస్తూ నడుస్తున్నది. కావున దాని నాయకుడు దానిని ఎటువైపు తీసుకవెళుచున్నాడో చూసుకోవాలి. ఇక నా విషయానికి వచ్చినచో కాబా సంరక్షకుడి ప్రమాణం! నేను తప్పకుండా వారిని సన్మార్గంలోనే నడిపించెదను. (తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 355.... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987). ముందుగా పేర్కొనబడిన కథనాలలో న్యాసుడు అని గలదు. కాని వివరణాత్మకముగా లేదు. లేదా బహుశా ఇదే వివరణ అయి ఉండవచ్చును.

మొత్తానికి హజ్రత్ ఉమర్ ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత మూడవ రోజు ఒక గొప్ప ప్రసంగాన్ని ఇచ్చారు. ప్రజలు హజ్రత్ ఉమర్ విషయంలో కోపంగా ఉన్నారనే విషయం తెలియగానే వారు ప్రజలందరిని నమాజ్ సమయంలో నమాజ్ కోసం ఏకం చేశారు. ఫలితముగా ప్రజలు ఏకమయ్యారు. ఆ తరువాత వారు మెంబర్‌పై హజ్రత్ అబూబకర్ కాళ్ళు పెట్టుకునే చోట కూర్చున్నారు. ప్రజలందరు ఏకమైన తరువాత వారు లేచి నిలబడ్డారు. ముందుగా అల్లాహ్ తాలాను అతని స్తోత్రములకు అనుగుణముగా ప్రశంసించారు, ఆపై దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ షరీఫ్‌ను పంపారు. ఆపై ఇలా అన్నారు. నా ఉద్రేక స్వభావంను చూసి కొందరు భయభ్రాంతులకు గురవుచున్నారనే విషయం నాకు తెలిసింది. పైగా వారు నా తోందరపాటు తనం వలన ఆందోళ చెందుతున్నారని తెలిసింది. అంతేగాకా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే హజ్రత్ ఉమర్ మాతో కఠినముగా వ్యవహరించెవారని చర్చించుకుంటున్నారని తెలిసింది. హజ్రత్ అబూబకర్ మా నాయకుడిగా ఉన్న కాలంలో కూడ ఉమర్ కఠినముగా వ్యవహరించేవారని చెప్పుకుంటున్నట్లు తెలిసింది. ఇప్పుడు సర్వాధికారాలన్నియు వారి చేతికి లభించినచో మాతో ఎలా వ్యవహరించునో అని కలత చెందుతున్నట్లు తెలిసింది. ఎవరైతే ఇలా ఆలోచిస్తున్నారో వారు సరిగానే ఆలోచిస్తున్నారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నప్పుడు నేను వారికి శిష్యుడిగా, ఒక సేవకుడిగా ఉన్నాను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కరుణా స్వభావం, సున్నిత మనస్థత్వంను ఎవరు కూడ పూర్తి స్థాయిలో అంచన వేయలేరు. అల్లాహ్ తాలా హుజూర్ (స)కు ఆయా లక్షణాలను అనుగ్రహించాడు. పైగా అల్లాహ్ తాలా హుజూర్ (స)కు తమ పేర్లలో నుండి రవూఫ్ మరియు రహీం అనే పేర్లను ఇచ్చాడు. ఆ సమయంలో నేను ఒక ఒరలేని ఖడ్గాన్ని. ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోరుకున్నచో నన్ను ఒరలో బంధించేవారు, లేక ఇతరులను వధించుటకు నన్ను అలాగే వదిలి వేసేవారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. హుజూర్ (స) నా పట్ల సంతోషంగానే ఉండేవారు. ఈ కారణం చేత నేను అదృష్ట వంతుడినైనందుకు నేను అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుకొనుచున్నాను. ఆ తరువాత మీపై హజ్రత్ అబూబకర్ ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. వారు ఎంతటి సున్నిత మనస్థత్వంను, దయాగుణంను, స్నేహభావమును కల్గినవారనగా మీలో ఎవరు కూడ ఆయా గుణాలను తిరస్కరించువారు లేరు. నేను వారికి కూడ సేవకుడిగా, సహాయకుడిగా ఉన్నాను. నా కఠినత్వంను వారి సున్నితత్వంతో కలిపాను, వారి చేతిలో నేను ఆరితేరిన ఖడ్గం వలే నడుచుకున్నాను. నేను వారి చేతిలో ఒక ఆయుధంలా ఉన్నాను. వారు కోరుకున్నచో నన్ను ఒరలో దాచిన ఖడ్గం వలే దాచిపెట్టేవారు లేదా నన్ను ఒరలేని ఖడ్గంలా దుష్టులను సంహరించుటకు వదిలి వేసేవారు. నేను వారితో ఈ విధముగానే కొనసాగాను. చివరికి వైభవోపేతుడైన అల్లాహ్ వారికి మరణంను ప్రసాదించాడు. వారు మరణ స్థితిలో కూడ నా పట్ల సంతోషంగానే ఉన్నారు. ఇందుకు నేను అదృష్టవంతుడిగా భావించుకుంటూ దేవునికి కృతజ్ఞతలు తెల్పుకొంటున్నాను. అల్‌హందులిల్లాహ్.

ఆ తరువాత మరల ఇలా ప్రసంగించారు: ఓ ప్రజలారా! నేను మీ వ్యవహారాలపై పర్యవేక్షకుడిగా నియమించబడ్డాను. ఇప్పుడు ఆ ఉద్రేకం బలహీన పడిందని భావించండి. కాని ఆ ఉద్రేకం ముసల్మానులపై దౌర్జన్యం చేయువారిపై, దాడులు చేయువారిపై తన ప్రతాపంను చూపును. మీపై బలహీనముగానే ప్రదర్శింప బడును కాని శత్రువులపై అంతకు రెట్టింపు ఉద్రేకము ప్రదర్శించబడును. ఇక సద్భావన గలవారు, ధార్మిక వేత్తలు, ప్రాధాన్యత కల్గిన వారి పట్ల వారు పరస్పరం చూపించుకునే మృదుత్వం కన్న నేను చాలా ఎక్కువ సున్నితముగా వ్యవహరించెదను. ఒకవేళ మీపై ఎవరైన దౌర్జన్యం చేసిన, మీపై దాడి చేసిన నేను వారి ఒక చెంపను నేలపై అదిమిపెట్టి, మరో చెంపపై నా కాలుతో త్రొక్కిపెట్టెదను. అప్పుడు అతడు సత్యాన్ని చాలా బాగుగా గ్రహించును. అనగా అలాంటి వారిపట్ల నేను చాలా కఠినముగా వ్యవహరించెదను. ఓ ప్రజలారా! మీకు నాపై చాలా హక్కులు ఉన్నాయి. వాటిని నేను మీకు తెలియజేస్తాను. వాటి విషయంలో మీరు నన్ను ప్రశ్నించవచ్చును. నాకు మీపై ఉన్న హక్కులు ఏమనగా, నేను మీ కొరకు చేయునట్టి ఖర్చు విషయంలో ఎలాంటి దాపరికం ఉండదు. అదే విధముగా అల్లాహ్ తాలా మీ కొరకు అనుగ్రహించినటు వంటి సంపదలో అల్లాహ్ తాలా ఏదేని ప్రత్యేక కార్యం కొరకు నిలిపినచో నిలుపుదును కాని ఇతర సమయంలో మీలో పంచిపెట్టదను. మీకు నాపై ఉన్న హక్కు ఏమిటనగా, ఆ సంపదను మీరు మీ సరైన మార్గంలో ఖర్చు చేసుకోండి. నాపై ఉన్న మీ హక్కులేమనగా, నేను మీకు పింఛనులు ఇస్తాను. రోజు వారి ఖర్చులు చెల్లిస్తాను. మిమ్ములను వినాశనపు మార్గాల నుండి కాపాడడం కూడ నా బాధ్యతయే. మీరు సైన్యంలో చేరి మీ గృహాలను వీడి, మీరు తిరిగి ఇంటికి చేరునంత వరకు నేను మీ పిల్లలకు, మీ కుటుంబీకులకు ఒక తండ్రిగా తోడుగా నిలుస్తూ వారి మంచి చెడులను చూసుకుంటాను. నేను ఈ విషయాలను తెల్పుచున్నాను. ఆపై మీ కోసం నా కోసం అల్లాహ్ నుండి క్షమాపణలు కోరుకుంటున్నాను. (ఇజాలతుల్ ఖఫాల అన్ ఖిలాఫతు ఖులఫాఅ, అనువాదం షా వలి ఉల్లాహ్ ముహద్దిస్ దిల్లి. సంపుటి 3, పుట 226-228)

హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలమును గూర్చి తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా తెల్పుచున్నారు.

ముసల్మానుల కన్నుల ముందు ఎల్లప్పుడు ఈ సూక్తి ఉండేది. అనగా తువద్దుల్ అమానాతి ఇలా అహ్‌లిహా అనగా పాలనదక్షత గలవారికి, నిర్వాహన వ్యవహారములను చక్కబెట్టువారికి ఈ బాధ్యతలను అప్పగించుము. ఎవరికైన ఈ బాధ్యతను అప్పగించినచో మరల వారి కన్నుల ముందు ఎల్లప్పుడు ఈ ధర్మశాస్త్ర ఆదేశము కదలాడుతూ ఉండేది. అనగా న్యాయబద్ధముగా, ధర్మబద్ధముగా అధికారమును చెలాయించుము. ఒకవేళ మీరు ధర్మబద్ధముగా నడుచుకోనిచో, ఒకవేళ మీరు న్యాయబద్ధమైన పరిపాలనను అందించనిచో, ఒకవేళ మీరు అధికార న్యాసతను చెల్లించనిచో దేవుడు తప్పకుండా మీ నుండి లెక్కతీసుకొనును. పైగా అతడు మీ ఈ దోషానికి తప్పకుండా మిమ్ములను శిక్షించును. ఈ విధానమే హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ స్వభావంపై చాలా ప్రభావం చూపింది. ఆ ప్రత్యేకతను చూసినచో ప్రజల రోమాలు నిక్కబొడు సుకునేవి. హజ్రత్ ఉమర్ ఇస్లాంలో రెండవ ఖలీఫాగా కొనసాగారు. వారు ఇస్లాం మరియు ముసల్మానుల ప్రగతి కోసం ఎన్నో త్యాగాలు చేస్తూ పరిపాలనను కొనసాగించారు. రాత్రింభవళ్ళు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఆరోపణలు చేయునట్టి యురోపియన్ చరిత్రకారులు , రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి తమ పుస్తకాలలో చాలా హీనంగా నవూజ్ బిల్లాహ్ వారు ధర్మబద్ధముగా వ్యవహరించలేదని వ్రాతలు వ్రాసేవారు కూడ అబూబకర్ మరియు ఉమర్‌లను గూర్చి ప్రస్తావించుచున్నప్పుడు వారు త్యాగస్ఫూర్తితో చాలా సేవలందించారని, వారి కృషికి, త్యాగస్ఫూర్తికి ఉదాహరణలు ప్రపంచంలోని ఏ పాలకుల చరిత్రలో కనిపించవని కొనియాడ కుండా ఉండలేక పోవుచున్నారు. ప్రత్యేకించి వారు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు పరిపాలనను చాలా ప్రశంసిస్తుంటారు. వారిని గూర్చి ఇలా పేర్కొంటారు: వారు ఇస్లాం ప్రగతికి

రాత్రింభవళ్ళు కృషి చేశారని, ఇస్లాం చట్టాన్ని వ్యాపింపజేస్తూ అమలు పర్చడానికి చాలా కృషి చేశారని, ముసల్మానుల అభివృద్ధి కొరకు కావలసిన అన్ని బాధ్యతలను నెరవేర్చినారని ప్రశంసలతో ముంచెత్తుతారు. కాని హజ్రత్ ఉమర్ పరిస్థితిని చూసినచో వారు వేలాది పనులు చేపట్టినప్పటికి, వేలాది త్యాగములు అర్పించినప్పటికి, వేలాది ఇబ్బందులను ఓర్పుతో భరించినప్పటికి వారి కళ్ళ ముందు ఎల్లప్పుడు ఇన్నల్లాహ యఅమురుకుం అన్ తువద్దుల్ అమానాతి ఇలా అహ్లిహా మరియు వ ఇజా హకమ్‌తుం బైనన్నాసి అన్ తహ్‌కుమూ బిల్ అద్‌లి అనే సూక్తులు కదలాడుచుండేవి. అనగా ఎప్పుడైన మిమ్ములను దేవుని ఏదేని కార్యము కొరకు నియమించినప్పుడు మీ దేశ ప్రజలు, మీ సోదరులు, తమను పరిపాలించడం కోసం మిమ్ములను అధికారిగా ఎన్నుకున్నప్పుడు మీరు న్యాయబద్ధముగా వ్యవహరించడం మీ ప్రధాన బాధ్యత. పైగా మీ శక్తిసామర్థ్యములు, మీ తెలివి తేటలను మీ సమాజ అభివృద్ధి కొరకు వెచ్చించవలెను. కావున హజ్రత్ ఉమర్ యొక్క ఈ ఘటన ఎంత భయంకరముగా ఉన్నదో చూడండి. ఒక దుష్టుడు తన మూర్ఖత్వం, అవివేకం వలన ఒక చురకత్తితో ఉమర్‌పై దాడి చేశాడు. వారికి ఇక మరణం తప్పదని అర్థమైనది. ఒక వైపు వారు మంచంపై పడుకొని గాయపు బాధతో తల్లడిల్లుతున్నారు. మరోవైపు పదే పదే అల్లాహుమ్మ లా అవయ్య వ లా లి, అల్లాహుమ్మ లా అవయ్య వ లా లి అనగా ఓ అల్లాహ్! నీవే నన్ను ఈ రాజ్యానికి అధికారిగా నియమించావు. ఒక న్యాసాన్ని నీవు నాకు అప్పగించావు, ఆ అధికార బాధ్యతను నేను సరిగా నెరవేర్చానా? లేదా? అనే విషయం నాకు తెలియదు. ఇప్పుడు నా మరణం తథ్యమైనది. నేను ఈ ప్రపంచాన్ని వీడి నీ వద్దకు వస్తున్నాను. ఓ నా దేవుడా! నేను చేసిన పనులకు ఫలితముగా ఎలాంటి ప్రతిఫలములను ఆశించడం లేదు. ఏదో గొప్ప బహుమానం కోసం ఆశపడడం లేదు. ఓ నా అల్లాహ్! నేను నిన్ను కోరుకునేది ఏమిటనగా, నీవు నన్ను కరుణిస్తూ నన్ను క్షమించుము. నాకు అప్పగించిన ఈ బాధ్యతను నెరవేర్చు ప్రక్రియలో జరిగిన లోటుపాటులకు నన్ను మన్నించుము అని దుఆ చేశారు. ఉమర్ చాలా గొప్ప వ్యక్తిత్వం గలవారు. వారి న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన పాలన దక్షతకు చెందిన ఉదాహరణలు ప్రపంచంలో చాలా అరుదుగా లభిస్తుంటాయి. అది కూడ వ ఇజా హకమ్‌తుం బైనన్నాస్ అన్ తహ్‌కుమూ బిల్ అద్‌లి ఆదేశానుసారం నడుచుకున్నప్పుడే. హజ్రత్ ఉమర్ మృతి చెందినప్పుడు ఎంతో బాధతో, ఆవేదనతో తల్లడిల్లుచూ మృతి చెందుతారు. వారు ఆ దేశ అభ్యుదయం కోసం చేసిన సేవలు, వారు ఆ దేశ ప్రజల ఉన్నతి కొరకు చేసిన సేవలు, వారు ఇస్లాంను ప్రగతి పథంలో నడిపించడం కోసం చేసిన సేవలు వారి మరణం ముందు విలువలేనివిగా కనిపించసాగాయి. వారి సేవలు దేశ ప్రజలకు, ముసల్మాను లందరికి చాలా గొప్పగా కనిపిస్తున్నాయి. వారి సేవలు వారి దేశాంతర ప్రజలకు కూడ గొప్పగా కనిపిస్తున్నాయి. వారి సేవలు కేవలం వారి దేశ ముసల్మానులకు, ముస్లిమేతరులకే గాకుండా, ప్రపంచంలో ఉన్నటు వంటి ఇతర దేశాల ప్రజలకు కూడ గొప్పగా కనిపిస్తున్నాయి. వారి సేవలు కేవలం వారి కాలపు ప్రజలకే గాకుండా వారిపాలన సాగిన 1300 సంవత్సరాల తరువాత కాలపు ప్రజలకు కూడ గొప్పగానే కనిపిస్తున్నాయి. తమ నాయకులపై దాడులు చేయడానికి వెనకాడని ప్రజలు కూడ వారి సేవలను చూసి ఉమర్ తమ పరిపాలన దక్షతలో అసాధారణ వ్యక్తి అని కొనియాడుచుంటారు. అయినా కూడ అన్ని గొప్ప సేవలకు హజ్రత్ ఉమర్ దృష్టిలో మాత్రం ఎలాంటి విలువలేదు. వారు తల్లడిల్లుతూ అల్లాహుమ్మా లా అలయ్య వ లా లి అనగా ఓ దేవుడా! నీవు నాకు ఒక బాధ్యతను అప్పగించావు. దాని బాధ్యతలు నేను సరిగా నెరవేర్చానా? లేదా? అనే విషయం నాకు తెలియదు. అందుకే నేను నీతోనే అభ్యర్థిస్తున్నాను, నీవే నన్ను క్షమించుము, నన్ను శిక్షించకుండా కాపాడుము అని పదే పదే దుఆ చేశారు. (ఇస్లామ్ కా ఇఖ్తిసాది నిజామ్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 18, పుట 11-13).

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరొక ప్రసంగంలో హజ్రత్ ఉమర్‌ను ప్రపంచ ఉపకారవేత్త అని కొనియాడుతూ ఇలా తెలిపారు: ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలాంటి వారు, అలాంటి వారు అని రచనలు చేసే పాశ్చాత్య రచయితలు కూడ హజ్రత్ ఉమర్‌ను గూర్చి మాత్రం "వారు ఎంతగొప్ప వ్యక్తిత్వం గలవారనగా, ప్రపంచంలో ఎవరు పునాదులు వేయని విధముగా ఒక గొప్ప ప్రభుత్వానికి వారు పటిష్టమైన పునాదిని వేశారని " కొనియాడుతుంటారు. ఒకవైపు వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషిస్తుంటారు. కాని హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హును మాత్రం కొనియాడు తుంటారు. అంతగొప్ప వ్యక్తి, అనుక్షణం వారి సాన్నిహిత్యం దొరికినచో బాగుండునని తలపించే వ్యక్తి, మరణించునప్పుడు మాత్రం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదల చెంత కొంత చోటు దొరికినచో ఎంత బాగుండునో అని ఎదురుచూసేవారు. ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని ప్రీతికనుగుణముగా నడుచుకోలేదని వారి ఏదేని ఒక కార్యము ద్వారా బహిర్గతమైనచో మరి హజ్రత్ ఉమర్ వంటి గొప్ప వ్యక్తిత్వం గల వారు అంత గొప్ప స్థాయికి చేరుకున్న తరువాత కూడ హుజూర్ (స) పాదాల వద్ద కొంత చోటు లభించినచో బాగుండేదని ఎందుకు ఆకాంక్షించారు. (దునియా కా ముహ్‌సిన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 10, పుట 262).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇక్కడ నిరూపించునదేమనగా, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికం వలన, వారు నేర్పిన క్రమశిక్షణ వలనే హజ్రత్ ఉమర్ ఇంత న్యాయబద్ధతగా పనిచేయగలిగారు, దైవభీతిని పెంపొందించుకోగలిగారు.

హజ్రత్ ఉమర్ రజికు దైవ ప్రవక్త (స) కుటుంబీకుల పట్ల ఉన్నటువంటి అభిమానంను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు:

హజ్రత్ ఆయిషా రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత కూడ చాలా కాలం వరకు జీవించే ఉన్నారు. హజ్రత్ ఉమర్ కాలంలో ఈరాన్‌ను జయించడం జరిగింది. అక్కడి నుండి పిండిని పట్టె అధునాతమైన పిండిమరను తీసుకరావడం జరిగింది. వాటి ద్వారా చాలా మెత్తగా పిండిని పట్టెవారు. మదీనాలో మొదటి పిండిమరను ఏర్పాటు చేసినప్పుడు మొదట పట్టిన పిండిని హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హుకు బహుమానంగా అందించండి అని హజ్రత్ ఉమర్ రజి ఆదేశించారు. కావున వారి ఆదేశానుసారం మొదట పట్టిన మెత్తని పిండిని హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హు గారి సన్నిధికి పంపించారు. వారి సేవకురాలు ఆ పిండితో మెత్తని సున్నితమైన రొట్టెలు చేశారు. గతంలో మెత్తటి పిండిని చూడని మదీనాకు చెందిన మహిళలు ఆ మెత్తటి పిండి ఎలా ఉంటుందో? వాటితో చేసిన రొట్టెలు ఎంత మెత్తగా ఉంటాయో? చూడడానికి హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హు ఇంట్లో ఏకమయ్యారు. ఇంట్లోని ప్రాంగణమంతయు మహిళలతో నిండిపోయింది. ఆ పిండితో చేసిన రొట్టెలను చూడాలని అందరు ఆత్రుతతో ఎదురు చూడసాగారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మహిళలను ఉద్దేశిస్తూ ప్రసంగిస్తున్నారు. ఆ క్రమంలోనే ఈ విధముగా తెలిపారు: అది చాలా విచిత్రమైన పిండి కావచ్చునని మీరు బావిస్తున్నారు కావచ్చును. అది చాలా గొప్ప పిండి కాదు. మీరు ప్రతి రోజు తింటున్న పిండికన్న తక్కువ స్థాయి కల్గిన పిండి అది. నేడు ఒక పేద మహిళ తినే పిండికన్న తక్కువ స్థాయి కల్గిన పిండి అది. కాని ఆ కాలంలో మదీనాలో లభించే పిండికన్న ఉత్తమమైనది, సున్నితమైనది. మొత్తానికి ఆ పిండితో రొట్టెలు చేశారు. మహిళలు ఆ రొట్టెలను చూసి ఆశ్చర్య పోయారు. వారు ఆశ్చర్యం నిండిన కన్నులతో తమ చేతి వ్రేళ్ళను ఆ రొట్టెలకు తగిలిస్తూ, ఆఁ ఎంత సున్నితమైన రొట్టెలో!, ఇంతకన్న మెత్తని పిండి ప్రపంచంలో మరెక్కడైన ఉంటుందా? అని అమితానందంతో అనేవారు.

రొట్టె సిద్ధమైనది. కాని ఇక్కడే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ ఆయిషాకు గల ఆదరాభిమానముల కథ మొదలవుతుంది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి ఎలాంటి మనోభావాలు వుండెనో తెలుస్తుంది. ఆ చిన్న రొట్టె నుండి ఒక ముక్క తీసుకొని హజ్రత్ ఆయిషా నోట్లో పెట్టుకొనిరి. ఈ రొట్టె తినదంతో హజ్రత్ ఆయిషా విచిత్ర హావభావాలకు లోనగుదరు, మెత్తటి రొట్టె తిని వారు అభిరుచి పొందుదురు, ఆనందము పొందుదురు, ఒక ప్రత్యేకమైన అనుభూతి పొందుతారని అక్కడున్న మహిళలందరు నిలబడి ఉల్లాసముతో వీక్షించసాగిరి. కాని హజ్రత్ ఆయిషా నోట్లో ఆ ముక్క వెల్లగానే ఎవరో స్వరం మూసివేసినట్లు

ఆ ముక్క నోట్లోనే వుండి పోయింది. అనంతరం వారి కండ్ల నుండి కన్నీరు టపా టపా రాలడం ప్రారంభమయ్యెను. స్త్రీలు ఇట్లనిరి. ఓ మా తల్లీ! పిండి చాలా మెత్తగున్నది, చెప్పలేనంతగా రొట్టె ఎంతో మెత్తగా వున్నది. కాని మీరు దీనిని మింగలేక పోయారు, మీకేమైనది, ఎందుకు ఏడుస్తున్నారు? ఈ పిండిలో ఏమైనా లోపమున్నదా? హజ్రత్ ఆయిషా ఇట్లనిరి. పిండిలో ఎలాంటి లోపము లేదు, ఇది చాలా మెత్తటి రొట్టె, ఇటువంటి రొట్టెను ఇంతకు ముందు మేమెన్నడు చూడలేదు. ఈ రొట్టెలో ఏదో లోపమున్నదని నా కండ్ల నుండి కన్నీరు రాలేదు. వాస్తవానికి పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితములోని గడుపుతున్న చివరి రోజులు నాకు గుర్తుకొచ్చినవి, వారు బలహీనమైనందున గట్టి ఆహారము తినలేక పోతుండిరి. అయినను ఆ రోజులలో కూడ మేము గోధుమలను రాళ్లతో రువ్వి, దాని రొట్టెలు చేసి వారికి తినిపించేవారము. అనంతరం వారిట్లనిరి. ఎవరి వలన మనకు ఈ వరములు లభించాయో వారే ఈ వరములను పొందకుండా వెళ్లిపోయారు. వారి వలన మనకు ఈ గౌరవములన్నియు లభించినవి, మనము ఈ వరములను వినియోగిస్తున్నాము. ఇలా మాట్లాడి వారు ఆ ముక్కను ఉమ్మి వేసి, ఇట్లనిరి. ఈ రొట్టెలను నా ముందడి నుండి తీసుకెళ్లండి, నాకు పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలము గుర్తుకొచ్చి నా స్వరము మూతపడుతుంది. ఈ రొట్టెను నేను తినలేను.

(ఆయిందా ఓ ఖౌమే ఇజ్జత్ పాయేంగే జో మాలి వ జాని ఖుర్బానియోం మే హిస్సలేంగి, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 21, పుట 155-156).

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ కాలములో పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు మదాయిన్‌ను జయించిరి. మదాయిన్ కిస్రా రాజధాని. అప్పుడు వారు వారిని మస్‌జిద్‌లో చర్మపు చాప పరచాలని ఆదేశించారు. ఈ చాపపై వేయబడిన శత్రు సామాగ్రి గురించి ఆదేశించారు. అనంతరం పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ప్రోగైరి. అందరి కంటే ముందు శత్రు సామాగ్రిని హజ్రత్ అలీ కుమారుడు హజ్రత్ హసన్ తీసుకొనిరి. ఓ అమీరుల్ ముమినీన్ అల్లాహ్ తఆలా ముస్లిములకు అందించిన ధనములో నా హక్కును నాకు ప్రసాదించండి. హజ్రత్ ఉమర్ చాలా ఆనందముతో, గౌరవముతో వారికి ఒక వెయ్యి దిర్‌హమ్‌లు ఇవ్వాలని ఆదేశించారు. హసన్ వెనుకకు జరిగిన తర్వాత అలీ కుమారుడు హుసేన్ వారి వద్దకు వచ్చి ఇట్లు వేడుకొనిరి. ఓ అమీరుల్ ముమినీన్ అల్లాహ్ తఆలా ముస్లిములకు అందించిన ధనములో నా హక్కును నాకు ప్రసాదించండి. హజ్రత్ ఉమర్ చాలా ఆనందముతో, గౌరవముతో వారికి ఒక వెయ్యి దిర్‌హమ్‌లు ఇవ్వాలని ఆదేశించారు. తర్వాత వారి కుమారుడు అనగా అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ వారి వద్దకు వచ్చి వారితో ఇట్లు వేడుకొనిరి. ఓ అమీరుల్ ముమినీన్ అల్లాహ్ తఆలా ముస్లిములకు అందించిన ధనములో నా హక్కును నాకు ప్రసాదించండి. హజ్రత్ ఉమర్ చాలా ఆనందముతో, గౌరవముతో వారికి ఐదు వందల దిర్‌హమ్‌లు ఇవ్వాలని ఆదేశించారు. బదులుగా అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఇట్లు వేడుకొనిరి. ఓ అమీరుల్ ముమినీన్ నేనొక శక్తివంతమైన వ్యక్తిని, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షములో ఖడ్గముతో యుద్ధము చేసేవాడిని. అప్పుడు హసన్, హుసేన్ చిన్న పిల్లలు, వారు మదీనా వీధులలో ఆడుకునేవారు. మీరు వారిద్దరికి వెయ్యి వెయ్యి దిర్‌హమ్‌లు ఇవ్వగా నాకు ఐదు వందల దిర్‌హమ్‌లు ఇచ్చారు. బదులుగా వారిట్లనిరి. అవును, వెళ్లు! వారిద్దరి తండ్రి వలె తండ్రిని, వారిద్దరి తల్లి వలె తల్లిని, వారి నాన (తాత) వలె నానను, వారి అమ్మమ్మ వలె అమ్మమ్మను వారిద్దరి చిన్నాన వలె చిన్నాను, వారిద్దరి మామయ్య వలె మామయ్యను, వారిద్దరి చిన్నమ్మ వలె చిన్నమ్మను నా దగ్గరికి తీసుకొని రా! నిశ్చయముగా నవ్వు తీసుకొని రాలేవు.

అబూజాఫర్ ఇట్లు ఉల్లేఖించారు. ప్రజల కొరకు గౌరవ వేతనము (పింఛన్) నిర్ణయించాలని హజ్రత్ ఉమర్ సంకల్పించినప్పుడు మీరు మీ నుండే ప్రారంభించండని ప్రజలు సలహా ఇచ్చారు. వాస్తవానికి వారి అభిప్రాయము అందరికంటే గొప్పగా వుండేది. కావున వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతి దగ్గరి బంధువు నుండి మొదలు పెట్టిరి. అనగా మొదట హజ్రత్ అబ్బాస్‌కు తర్వాత హజ్రత్ అలీకి భాగము నిర్ణయించిరి.

హజ్రత్ ఇమామ్ హసన్, ఇమామ్ హుసేన్‌ను హజ్రత్ ఉమర్ గౌరవించేవారు, వారిని సవారిపై ఎక్కించేవారు, వారి తండ్రికి బహుకరించినట్లే వారిద్దరికి బహుకరించేవారు. ఒకసారి యెమెన్ నుండి కొన్ని వస్త్రములు అనగా దుస్తులు వచ్చెను. వాటిని వారు అనుచరుల కుమారులలో పంచిపెట్టిరి. వారిద్దరికి ఏమియును ఇవ్వలేదు. వారిద్దరి స్థాయికి తగ్గట్లు వాటిలో ఏమియును లేదని వారు తెలిపి వారిద్దరికి తగ్గట్లు పంపవలెనని యెమెన్ ఉపాధ్యక్షునికి సందేశము పంపిరి.

ఈ ప్రస్తావన ఇన్‌షాఅల్లాహ్ ఇంకా కొనసాగును. ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావించి నమాజ్ తర్వాత వారి జనాజ నమాజ్ చదివించదలచితిని. వీరిలో మొదటి ప్రస్తావన ఫైజ్ అహ్మద్ గుజ్రాతి దర్వేష్ నాజిర్ బైతుల్ మాల్ గారి భార్య సుహైలహ్ మహ్‌బూబ్ గారిది. ఈ సుహైలహ్ గారు 90 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేసి వుండిరి. వీరు బిహార్‌లోని విద్యావంతులైన వంశమునకు చెందినవారు. వీరి తండ్రి అహ్మదీయులు కారు. కాని వీరి తల్లి తమ తండ్రి బైఅత్ చేసిన తర్వాత స్వయంగా పఠించి జమాఅత్‌లో ప్రవేశించిరి. మూడు, నాలుగు సంవత్సరములు తమ భర్త విముఖత వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొనిరి. కాని అహ్మదియ్యత్‌లో స్థిరంగా వుండిరి. వీరి భర్త అహ్మదీ కాకున్నను తర్వాత వ్యతిరేకతను వదలి పెట్టిరి. కుమార్తెల వివాహము కూడ అహ్మదీ కుటుంబములలో చేసిరి. ఈ విధంగా సుహైలహ్ గారి వివాహము కూడ అహ్మదీయులలో అయినది. మృతురాలి తల్లి 1958 సం॥లో తమ కుమార్తె సుహైలహ్ మహ్‌బూబ్ గారితో కలిసి మొదటిసారి ఖాదియాన్‌కు వచ్చిరి. సుహైలహ్ మహ్‌బూబ్ గారిట్లు తెలిపిరి. నాకు ఖాదియాన్ పట్టణముతో చాలా అభిమానము ఏర్పడినది, ఎలాగైనా ఖాదియాన్‌లోనే నివాసముండాలని చాలా దుఆలు చేసిరి. అనంతరం వారు జీవితము సమర్పించిరి. ఇందుకు అప్పుడు నాజిర్ ఖిద్మతె దర్వేషాన్‌గా వున్నటువంటి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు జీవిత సమర్పణ ఉత్తరమునకు బదులుగా వారికి ఇట్లు సమాధానము పంపిరి. మీ సమర్పణ గురించి నాకు తెలిసినది. మీరు తీసుకున్న ఈ నిర్ణయము చాలా గౌరవించదగ్గది. సమర్పణ వలన ధార్మిక అవగాహనను పెంచుకొనుట మీ మొదటి కర్తవ్యము. తద్వారా మీరు ఉత్తమ ఆదర్శవంతులగుటకు మీరు తమ కర్మలను ఇస్లాం, అహ్మదియ్యత్‌కు అనుగుణంగా మార్చుకోగలరు. 1964 సం॥లో వారు జమాఅత్ ఉద్యోగములో చేరిరి. 1964 సం॥లోనే మృతురాలి వివాహము చౌధ్రీ అబ్దుల్లాహ్ దర్వేష్ గారితో అయినది. వారితో ఒక కుమార్తె జన్మించెను. కాని కొంత కాలము తర్వాత విడాకులైనది. అనంతరం వీరి రెండవ వివాహము చౌధ్రీ ఫైజ్ అహ్మద్ గుజ్రాతీ దర్వేష్ గారితో అయినది. వారితో ఒక కుమారుడు జన్మించెను. కాని అతడు బాల్యములోనే మృతి చెందెను. మృతురాలు పదవి విరమణ చేసేంత వరకు సుమారు 30 సం॥లు నుస్రత్ గర్ల్స్ హై స్కూల్ ఖాదియాన్‌లో ప్రధానోపాధ్యాయురాలి గా సేవలందించు అనుగ్రహము పొందారు.

రెండవ ప్రస్తావన రాజా ఖుర్షీద్ అహ్మద్ మునీర్ సంస్థ మురబ్బి గారిది. ప్రస్తుతం వీరు ఆస్ట్రేలియాలో వుండిరి, అక్కడే మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. మృతులు వసియ్యత్ చేసి వుండిరి. వీరికి సుదీర్ఘ కాలము వరకు పాకిస్తాన్, పాకిస్తాన్ కాశ్మీర్‌లోని వివిధ ప్రాంతములలో మురబ్బి సిల్సిలహ్‌గా సేవలందించు అనుగ్రహము లభించినది. వీరొక ధైర్యవంతులైన మురబ్బి సిల్సిలహ్‌గా వుండిరి. పాకిస్తాన్ కాశ్మీర్‌లో వున్నప్పుడు వీరు చాలా ఇబ్బందులను ఎదుర్కొనిరి. 74 సం॥లో క్లిష్టమైన పరిస్థితులలో వీరు చాలా ధైర్యముతో వ్యతిరేకతను ఎదుర్కొనిరి. అక్కడ మన ఒక ధైర్యవంతుడైన మురబ్బి వున్నాడని ఒక మీటింగులో వారి గురించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ చెప్పారు. ధైర్యవంతుడైన మురబ్బి అనే బిరుదుతో వారిని సత్కరించిరి. రాజా ఖుర్షీద్ అహ్మద్ మునీర్ గారు రావల్పిండిలో తమ ఒక గృహమును కూడ జమాఅత్ కొరకు కానుకగా సమర్పించిరి. దానిని అనగా వారి కానుకను హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె తమ హయాంలో స్వీకరించిరి. రాజా గారు దేశ విభజన తర్వాత అహ్మద్ నగర్‌కు నివాసము మార్చుకొనిరి. అనంతరం అక్కడే వుంటూ జామిఅహ్ అహ్మదియ్యహ్‌లో చదువుకొనిరి. ఖర్చులను పూర్తి చేసుకొనుటకు ఒక చిన్న గదిలో దుకాణము

తెరిచిరి. 1948 సం॥లో వారు ఫుర్ఖాన్ బటాలియన్‌లో కూడ చేరిరి. 1949 సం॥లో మౌల్వీ ఫాజిల్ పరీక్షలో ఉత్తీర్ణులైనారు. జామిఅహ్‌లో షాహిద్ మొదటి తరగతిలో ఉత్తీర్ణులైన తర్వాత మురబ్బి సిల్సిలహ్‌గా పాకిస్తాన్‌లోని వివిధ ప్రాంతములలో, కాశ్మీర్‌లో ధార్మిక సేవలందించారు. 1974 సం॥లో వారి ఇంటిపై దాడి జరిగినది. కాని వారు చాలా ధైర్యముతో ఎదురించిరి. గుంపులోని ప్రజలు రాళ్లు రువ్వడంతో వారు గాయాలపాలైరి. కాని కుటుంబ సభ్యులందరు సురక్షితంగా వుండిరి. వారు ఎల్లప్పుడు స్థిరంగా వుండాలని నొక్కి చెప్పేవారు. దైవ సంస్థలపై ఇలాంటి ఆపదలు, పరీక్షలు వస్తుంటాయని చెప్పేవారు. చాలా సాహసముతో జమాఅత్‌లలో పర్యటించేవారు. ప్రజల ఇండ్లలోకి ప్రవేశించేవారు. జమాఅత్ సభ్యులతో భేటి అగుటకు వెళ్లినప్పుడు పర్యటనలో కొన్ని సార్లు ప్రజలు వారిని పట్టుకొని దండించిరి కూడ. కాని ఎన్నడు వారు ఫిర్యాదు చేయలేదు. వారికి నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలున్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో వుంటుండిరి. అక్కడే మృతి చెందిరి.

మరో ప్రస్తావన జమీర్ అహ్మద్ నదీమ్ గారిది. 56 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరు క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతుండిరి. వారి ముత్తాత రహీమ్ బఖ్ష్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు. వారి ద్వారా 1897 సం॥లో వీరి వంశములో అహ్మదియ్యత్ వచ్చినది. ఇమామ్ మహ్దీ అవతరించారని వారి ముత్తాత (పడ్‌దాదా) విన్నప్పుడు జిల్లా గుర్దాస్‌పూర్‌లోని తమ గ్రామము షికార్‌పూర్ మాఛియాం నుండి జల్సలో పాల్గొనుటకు ఖాదియాన్ వచ్చిరి. అలా బైఅత్ చేసిరి. అనంతరం తమ సమీప బంధువు మెహెర్‌దీన్ గారికి చెప్పగా వారు వెళ్లి బైఅత్ చేసిరి. వారి ప్రచారము వలన దాదాపు గ్రామ ప్రజలందరు అహ్మదీయులైరి. జమీర్ గారు జామిఅహ్‌లో ఉత్తీర్ణులైన తర్వాత ఇస్లాహ్ వ ఇర్షాద్ మఖామీ ఆధ్వర్యములో కొంత కాలము వరకు బయట జమాఅత్‌లలో పని చేశారు. అనంతరం మన్సూబహ్ బందీ కమిటీ కార్యాలయములో వారు నియమించబడిరి. అనంతరం ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్యహ్ ఆధ్వర్యములో సేవలందించారు. 2005వ సం॥ నుండి మృతి చెందే వరకు వీరు ముఆవిన్ నాజిర్ వసియ్యత్ ఆహ్వాన శాఖలో వుండిరి. అల్లాహ్ తఆలా వారికి ఒక కుమారుడు, ఒక కుమార్తెను ప్రసాదించెను. వారి కుమారుడు కూడ జమాఅత్ మురబ్బిగా వున్నారు. బాస్కెట్ బాల్ మంచి ఆటగాడిగా వుండిరి, అందుకే ప్రజలతో మంచి సంబంధములు నెరిపేవారు. ఆయా సంబంధములను జమాఅత్ కొరకు వినియోగించి లాభము కలిగించేవారు. తహజ్జుద్ నమాజ్ సలుపేవారు. అల్లాహ్ తఆలాపై గట్టి నమ్మకముండెను. కష్టము వచ్చినప్పుడు వెంటనే రెండు రకాతులు నఫిల్ చదివి వర్తమాన ఖలీఫాకు దుఆ నిమిత్తం ఉత్తరము వ్రాయుట వారి అలవాటుగా వుండెను. వారి దుఆలను, నవాఫిల్‌ను అల్లాహ్ తఆలా తన కృపానుసారము ఆమోదించేది కూడ.

మరో ప్రస్తావన గౌ॥ ఈసా మూకీ తలీమహ్ గారిది. వీరు తన్జానియహ్ దేశస్థులు. కొద్ది రోజుల క్రితం వీరు మృతి చెందిరి. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరు క్రైస్తవ కుటుంబములో జన్మించిరి. 19 సం॥ల వయసులో చుట్టు ప్రక్కల పరిస్థితులతో ప్రభావితులై ధార్మిక సంభాషణలో ఆసక్తి కనబర్చిరి. తద్వారా ఇస్లాం స్వీకరించు అనుగ్రహము లభించెను. కొన్ని సంవత్సరముల తర్వాత జమాఅత్ విశ్వాసముల గురించి పరిచయమైనది. పరిశోధించిన తర్వాత 1992వ సం॥లో బైఅత్ చేసి అహ్మదియ్యహ్ జమాఅత్‌లో ప్రవేశించిరి. బైఅత్ తర్వాత మృతునిలో ఒక పవిత్ర మార్పు సంభవించెను. అది వారి సమీపులకు కూడ స్పష్టంగా తెలిసేది. వారిలోని ఈ పవిత్ర మార్పును చూసి వారి సతీమణి కూడ బైఅత్ చేసిరి. బైఅత్ తర్వాత మృతులు తమ ధార్మిక విద్యను పెంచుకొనుటకు చాలా కష్టపడిరి. తాము పనిలో వున్నప్పుడు సైతం ఇస్లాం, అహ్మదియ్యత్ ప్రచార అవకాశమును వదులుకునే వారు కాదు. చందాలు చెల్లించుటకు ఎల్లప్పుడు ముందుండేవారు. దైవ మార్గములో ఖర్చు చేయడం వలన వ్యాపారములో, ధనములో శుభము కలుగుతుందని అనేక సార్లు వ్యక్తపరిచారు. వారు వ్యాపారము చేసేవారు. చాలా సత్ప్రవర్తనలు కలిగి వుండేవారు, అందరితో కలిసి మెలిసి వుండేవారు, నిరాడంబరులు. జీవిత సమర్పితులు, జమాఅత్ పదవిదారులను చాలా గౌరవించేవారు. మృతులు వసియ్యత్ చేసి వుండిరి. వీరి జ్ఞాపకార్థం ఇద్దరు భార్యలు, పది మంది పిల్లలున్నారు. అమీర్ మిష్నరి ఇంచార్జి తన్జానియహ్ ఇట్లు వ్రాసిరి. మృతుణ్ణి దారుస్సలాం రీజనల్ అధ్యక్షునిగా నియమించబడెను. వారి స్వభావములో చాలా సాదాతనముండెను. దాని వలన వారు ప్రజల హృదయాలలో అభిమానము సంపాదించుకునేవారు. మౌనంగా సేవలందించే ఉత్తములు. అనంతరం వారు నాయిబ్ అమీర్ తన్జానియహ్‌గా నియమితులైరి. ఈ పదవిలో వారు ఎంతో గొప్పగా సేవలందించారు. మంచి విలువైన అభిప్రాయము తెలిపేవారు. జమాఅత్ వ్యవస్థను ఎల్లప్పుడు గౌరవము, మర్యాదతో చూసేవారు. అహ్మదీయులు పరస్పరం సామరస్యముతో వుండాలని, అహ్మదియ్య ఖిలాఫత్‌తో ముడిపడి వుండాలని నొక్కి చెప్పేవారు. జమాఅత్ సేవకుల స్వంత అవసరాలను తీర్చేవారు. సాధ్యమైనంత వరకు సహాయము చేయుటకు ప్రయత్నించేవారు. బస్సులలో సమయము వృథా కాకూడదని తమ పనికి వెళ్తుండగా ఉద్యోగులను తమ కారులో కార్యాలయానికి తీసుకెళ్లేవారు. తమ గృహములో నమాజ్ కేంద్రముగా ఒక గదిని కేటాయించి వుండిరి. అక్కడే నమాజులు సలుపేవారు. మూసీల ఆస్తిలోని భాగము (వసియ్యత్ చందా) చెల్లించుటకు పిలుపునివ్వగా అందరికంటే ముందు వారు తమ రెండు విలువైన ఆస్తుల విలువను లెక్కింప జేయించి చందా చెల్లించిరి.

మరో ప్రస్తావన గౌ॥ షేఖ్ ముబష్షిర్ అహ్మద్ గారు సూపర్ వైజర్ నజామత్ తామీరాత్ ఖాదియాన్ గారిది. వీరు షేఖ్ అస్రార్ అహ్మద్ కేరంగ్ ఒడిశా ఇండియా కుమారులు. కరోనా వలన వీరు కూడ కొద్ది రోజుల క్రితం 33 సంవత్సరముల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. మృతులు జన్మతః అహ్మదీయులు. పాత అహ్మదీయుల వంశములోని వంశము వీరిది. వీరు మంచి సత్ప్రవర్తనలు కలిగి వున్న, నమాజులు సలుపే, ధార్మిక సేవలకు ఎల్లప్పుడు సిద్ధముగా వుండే జమాఅత్ సేవకులు. బాల్యము నుండే మస్జిద్‌తో ప్రత్యేక అనుబంధము వుండెను. 8 సంవత్సరముల నుండి మృతులు నజమాత్ తామీరాత్‌లో చాలా మంచిగా సూపర్ వైజర్‌గా సేవలందిస్తుండిరి. చాలా గంభీరముగా పని చేసేవారు. లోతుగా తమ పనిని పర్యవేక్షించే వారు. వీరి జ్ఞాపకార్థం వితంతువుతో పాటు తల్లిదండ్రులు, ఇద్దరు సోదరులు, ఒక సోదరి వున్నారు.

మరో ప్రస్తావన గౌ॥ సైఫ్ అలీ షాహిద్ గారిది. వీరు సిడ్నీలో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తఆలా కృపానుసారము వసియ్యత్ చేసి వుండిరి. వీరి తల్లి తరపున చౌధ్రీ ముహమ్మద్ అలీ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనుచరులుగా వుండిరి. వీరు చౌధ్రీ గామె ఖాన్ గారి (నవాసా) మనుమలు, ముని మనుమలు. వీరి సోదరుడు హైదర్ అలీ జఫర్ గారు జర్మనీలో ముబల్లిఘ్‌గా వున్నారు. ప్రస్తుతం నాయిబ్ అమీర్‌గా కూడ వున్నారు. వీరిట్లు తెలిపిరి. 1961 సం॥లో వీరు పదవ తరగతిలో ఉత్తీర్ణులై హైద్రాబాద్‌లో ఉద్యోగములో చేరిరి. అనంతరం సోదరులమైన మా ఇద్దరి ఖర్చులను కూడ వారు చెల్లించేవారు. వారెంతో నిస్వార్థముగా వినయముతో తమ తల్లిదండ్రులకు కూడ సేవలందించిరి. కలిసి మెలిసి వుండేవారు, మృదువుగా మాట్లాడేవారు,

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

నిరాడంబరులు, పిల్లలతో అనురాగముతో, యువకులతో ఆత్మీయతతో వ్యవహరించేవారు. జమాఅత్ వ్యవస్థ, ఖిలాఫత్‌తో అమితమైన ప్రేమ, విధేయత అనుబంధము కలిగి వుండిరి. తమ పిల్లలకు కూడ ఎల్లప్పుడు ఖిలాఫత్‌తో ప్రేమ, విధేయత పాఠము ఇచ్చారు. తహజ్జుద్ నమాజ్ సలుపేవారు, నమాజులను ఎంతో శ్రద్ధతో సలుపేవారు. వీరు పాకిస్తాన్‌లో వున్నప్పుడు ఆర్థిక కార్యదర్శి, వక్ఫె జదీద్ కార్యదర్శిగా సేవలందించు అనుగ్రహము వీరికి లభించినది. తర్వాత వీరిని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె మీర్‌పూర్‌ఖాస్‌కు సదర్ జమాఅత్‌గా నియమించిరి. అక్కడ అమారత్ ప్రారంభమయ్యేంత వరకు వీరు సదర్ జమాఅత్‌గా వున్నారు. డాక్టర్ అబ్దుల్ మన్నాన్ సిద్ధీకీ అమరులైన తర్వాత వీరు స్థానిక అమీర్, జిల్లా అమీర్‌గా సేవలందించు అనుగ్రహము వీరికి లభించినది. ఆస్ట్రేలియాకు వలస వెళ్లేంత వరకు మీర్‌పూర్ జిల్లా అమీర్‌గా వుండిరి. ఉపశాఖలలో కూడ వీరికి చాలా సేవలందించు అనుగ్రహము లభించినది. ఇంకా ఆస్ట్రేలియాలో ఖజా బోర్డ్‌లో సభ్యులుగా వుండిరి. నాయిబ్ సదర్ అవ్వల్ అన్సారుల్లాహ్‌గా వుండిరి. 2016వ సం॥ నుండి వివాహ సంబంధముల కార్యదర్శిగా పని చేస్తుండిరి. వీరి జీవితములోనే ఇద్దరు కుమారులు మృతి చెందిరి. వారి బాధను వీరు చాలా ఓర్పుతో సహించిరి. వీరి జ్ఞాపకార్థం భార్యతో పాటు నలుగురు కుమారులున్నారు.

మరో ప్రస్తావన గౌ॥ మసూద్ అహ్మద్ హయాత్ వల్దు రషీద్ అహ్మద్ హయాత్ గారిది. వీరు 80 స॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరి వంశములో కూడ వీరి దాద హజ్రత్ బాబూ ఉమర్ హయాత్ వల్దు చౌధ్రీ పీర్ బఖ్ష్ గారి ద్వారా అహ్మదియ్యత్ వచ్చినది. ఉమర్ హయాత్ రజియల్లాహు తఆలా అన్‌హు 14 సం॥ల వయసులో 1898వ సం॥లో బైఅత్ చేసి అహ్మదియ్య జమాఅత్‌లో ప్రవేశించిరి. మొదట సైన్యములో ఉద్యోగము చేసిరి. అనంతరం కీన్యా వెళ్లిపోయిరి. మసూద్ హయాత్ గారు కీన్యా నుండి 1967 సం॥లో ఇంగ్లాండ్ వచ్చేసిరి. అనంతరం ఇక్కడే వుండిపోయారు. చాలా సున్నిత మనస్కులు, ప్రార్థనలు, ఉపవాసములకు కట్టుబడి వుండేవారు. మంచి సత్ప్రవర్తనలు, కలిసి మెలిసి వుండేవారు, అతిథి మర్యాదలు చేసేవారు, సానుభూతి పరులైన వ్యక్తి. రెండు సార్లు హజ్ చేయు అనుగ్రహము వీరికి లభించినది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబెతో కలిసి వివిధ దేశములలో పర్యటించినప్పుడు డ్రైవింగ్, సెక్యూరిటి సేవలందించు అనుగ్రహము లభించినది. 1983వ సం॥లో బైతుల్ అహద్ మస్జిద్ కొనుగోలు చేసినప్పుడు అందులో అందరికంటే ఎక్కువ భాగము, మృతుని, మృతుని భార్య తాహిరహ్ హయాత్ గారిది వుండెను. ఆర్థికంగా అల్లాహ్ తఆలా వారికి ప్రత్యేక అనుగ్రహము ప్రసాదించెను. ఆ ధనములోని పెద్ద భాగమును వారు అల్లాహ్ మార్గములో వినియోగించేవారు. రెడ్ బ్రిడ్జ్ ఈస్ట్ లండన్ జమాఅత్ విడిగా ఏర్పడినప్పుడు ఆ జమాఅత్ కొరకు వేరే మస్జిద్ లేకుండెను. ఈ విషయము వారికి తెలిసినప్పుడు తమ గృహములోని ఒక భాగమును కేటాయించారు. అక్కడ మూడు సంవత్సరముల వరకు జమాఅత్ కేంద్రము కొనసాగినది. అక్కడ జమాఅత్ వివిధ పనులు కూడ చేసేవారు. వారికి ఇద్దరు కుమారులున్నారు. మొదటి భార్య మృతి చెందగా రెండవ భార్య వున్నారు, ఇద్దరు కుమారులున్నారు.

అల్లాహ్ తఆలా ఈ మృతులందరితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారి సంతానమును కూడ జమాఅత్‌తో జోడించి వుంచుగాక! వారి భావి తరాల కొరకు వారి పెద్దల దుఆలు ఆమోదించబడుగాక! నేనింతకు ముందు చెప్పినట్లు నమాజ్ తర్వాత అంత్యక్రియ ప్రార్థన (నమాజ్ జనాజ) చదివింతును.

---ఖుత్బా సానియా----

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరుల సంఘటణలను చదివిన్నప్పుడు, లేదా విన్నప్పుడు వారి స్వభావంను ,సత్యమును, గుర్తించుటకు వారి వ్యాకులత, వారి ప్రాణము, ధనము, త్యాగము చేయు ప్రయత్నపు వ్యాకులత, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారి ప్రేమానురాగంను తమ తమ ఉత్సాహము, ఆలోచనలను అనుసరించిన ప్రమాణముల బహిర్గతం మనకు కనిపించును. వీరు మొదటి వారితో కలిసేందుకు తమ తమ పద్దుతులలో బాధ్యతను నిర్వర్తించు వారగుటకు కృషి చేసేవారు. ప్రతి ఒక్కరికి ఒక్కొక్క విధానం ఉండెను. వారిని చూసిన వారు, వారితో సన్నిహిత సంబంధమున్న వారు, తమ తమ విధానము, ప్రవర్తన పరంగా, తమ తమ స్థోమత మెరకు ఉపదేశము పొందిరి. లేదా కొన్ని విషయమలతో ఫలితమును రాబట్టిరి.

హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు స్వయంగా ఆ అనుచరులలో ఒకరు. సుమారు అనుచరులందరితో లేదా కనీసం వారు సంఘటణలను ప్రస్థావించే వారితోనైన వారికి స్వీయ అనుబంధము ఉండేది. వారు అనుచరుల సంఘటణలను ప్రస్థావించునప్పుడు, వాటి ఫలితములను రాబట్టి వాటిని ఉపదేశములుగా బహిర్గత పర్చినప్పుడు వాటి ప్రభావం ప్రత్యేకంగా హృదయంపై పడును. ఒక్కొక్క సారి మనము ఒక సంఘటణను ఒక రకముగా ఆలోచించెదము. కాని గ్రహించినచో వివిధ కోణములు మన ముందుకు వచ్చును. మరియు ఒకే సంఘటణ వివిధ రకాలుగా ఉపదేశముగును. ఉదా॥ మౌల్వి బుర్హానోద్దిన్ జిహ్‌లమి గారి సంఘటణ గలదు. దీనిని హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ ( ర.అ) గారు తమ పద్దతిలో ప్రస్థావించిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో మౌల్వి బుర్హానోద్దిన్ గారు మొదటి సారి కలసిన సన్నివేశం ఒక విచిత్రమైన సంఘటణఅని హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) ప్రస్థావించిరి. నేను (అనగా మౌల్వి బుర్హానోద్దిన్ గారు) ఖాదియాన్ వచ్చినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గుర్దాస్‌పూర్‌లో ఉండిరి. అందుకే అక్కడికి వెళ్ళితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విడిది చేసిన గృహమునకు ఒక ప్రక్కన తోట యుండెను. క్రీ॥ శే॥ హామిద్ అలీ గారు ద్వారము వద్ద కూర్చొనిరి. లోనికి వెళ్ళుటకు అతను అనుమతించ లేదు. అందువలన నేను రహస్యంగా తలపు వద్దకు చేరుకొని, చిన్నగా తలపు తీసి చూడగా హజ్రత్ గారు అటు ఇటు నడుచుచు, త్వర త్వరగా అడుగులు వేయుచుండిరి.(ఈ సంఘటణను మనము అనేక సంర్భములలో విన్నాము. మౌల్వి గారు ఇట్లనిరి: ) నేను వెంటనే వెనిక్కి తిరిగి, వేగముగా అడుగులు వేయుచున్న ఈ వ్యక్తి సత్యవంతుడే, తప్పక ఇతను ఏదో సుదూర ప్రాంతమునకు చేరుకోవలసి యున్నది, అందుకే ఇంత వేగముగా అడుగులు వేయు చున్నాడని నేను భావించితిని. (హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు ఇట్లనిరి). వీరు వహాభీ వర్గియులైనను ఈ విధముగా అలోచించుట చాలా ఆశ్చర్యకర విషయం. ఎందుకనగా సాధారణముగా వీరు పట్టు వీడకుండ మొండిగా వ్యవహరిస్తుంటారు.

(అనగా వహాభీ జనులు మొండివారు-కఠిన స్వభావులు) ( అల్ ఫజల్ 17- ఏప్రిల్-1922సం॥, పుట 6, సంఛిక9, సంఖ్య 81)

ఇక్కడ మీరు గమనించవచ్చును! అల్లాహ్ తాలా మౌల్వి గారికి సత్యమును గ్రహించు అనుగ్రహమును ప్రసాధించ దల్చినందున ఏటువంటి పవిత్ర ఖుర్ఆన్ నిదర్శనము, హదీస్ నిదర్శనము లేదా మరే నిదర్శనమును అర్దం చేసుకోవలనే ఆలోచన కలుగలేదు. వహాభీలు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిదప దైవవాణి, సూవార్తల ద్వారం ముయబడినదని ఖచ్చితముగా విశ్వసించెదరు. బహుశా వారు ప్రవక్తలకు, అవతారులకు మాపై ఏ ఆధిపత్యం లేదనికూడ భావించుకొందురు (అల్లాహ్ క్షమించుగాక !) ఏవిధముగానైతే మేము ఉన్నామో,

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

ఇతర జనులు గలరో, అదే విధముగా ప్రవక్తలు కూడ మానవులే, అవతారులు కూడ మానవులే అని కూడ భావించుకొందురు. వారి గూర్చి తెలియని వారు మీలో ఉన్నందున వారిని గూర్చి సంక్షిప్తంగా తెలుపెదను.

వారి ఈ తప్పుడు అభిప్రాయాన్ని దూరం చేయుటకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇలా తెల్పిరి: ప్రవక్తల ఉనికి కూడ ఒక వర్షం లాంటిదే, అ ఉనికి అత్యంత ఘనత గలైది యుండును, సుగుణాలన్ని సంయుక్తమై ఉండును, ప్రపంచీకుల కొరకు వారిలో శుభములుండును. అంతటి ఘనత గల వారిని సాధరణ మానవుల వలే భావించుట మహా పాపం.( ప్రవక్తలు కూడ మావలె మానవులే అని వహాభీలు భావించుకొన్నట్లు) ప్రవక్తలతో,సత్పుర్షులతో అభిమానంతో మసలుకొన్నచో విశ్వాసపు శక్తి పటిష్ఠమవుతుంది.

( మల్ఫూజాత్ సంపుటి5, పుట 213, అనుబంధం, ఎడిషన్1985, ప్రచురణ లండన్)

ప్రవక్తలతో, సత్పుర్షులతో అభిమానంతో మసలుకొన్నచో విశ్వాసం పటిష్టమవుతుందనేది ఇందులో గల ప్రత్యేకమైన ఆంశం. మొత్తమునకు హ్రజత్ మౌల్వి బుర్హానోద్దిన్ గారి సత్య స్వభావం హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం త్వరగా నడుచటనే సత్యసంకేతముగా భావించెను. అల్లాహ్ తాలా ప్రత్యేక ఆప్యాతచూపు మౌల్వి గారిపై పడెను. ఎందుకనగా నిదర్శనములను విని, సంకేతములను చూసి కూడ నమ్మని వారున్నారు. వహాభీలందరు కఠిన హృదయులుగా ఉంటారని మనము అనుట కూడ సమంజసము కాదు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యమును విశ్వసించి వారి బైఅత్ చేసిన వారిలో వేలాది మంది ఆఫ్రికాకు చెందినవారు యున్నారు. సువార్తవాణి ఎల్లప్పుడు అవసరముండ వలెననే భావన కూడ వారిలో కల్గినది. దైవ మిత్రులు, సందేశహరులు వర్షము వలె యుందురు. వారి రాకతో భూమి సశ్యశ్యామలముగా యుండునని వారికి తెలసినది . కావున ఆధ్యాత్మిక సశ్యశ్యామలము కొరకు దైవ వాణి కొనసాగుట తప్పని సరి.

మరల హ్రజత్ సేఠ్ అబ్దుర్రహ్మాన్ మద్రాస్ నివాసులు గారి స్వఛ్చతతో,త్యాగముతో కూడిన ఒక సంఘటణను హ్రజత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు తెల్పిరి. సేఠ్ అబ్దుర్రహ్మాన్ గారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలోనే అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. వారు ఎంతో విధేయులై యుండిరి, అతిగా ప్రచారం చేసే వారు.వారి ఈ సంఘటనను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా బాధతో వినిపించెవారు.(హ్రజత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు తెల్పిరి.) ఈ సంఘటణ నాకు ఎప్పుడు గుర్తుకొచ్చిన వారి కొరకు దు:ఆ చేయాలని ఉంటుంది. ఆరంభములో వారి ఆర్ధిక స్థితి చాలా మంచిగా యుండెను. ఆ సమయంలో కూడ వారు ధర్మము కొరకు చాలా త్యాగము చేసేవారు, నెలకు మూడు, నాలుగు, ఐదువందల రుపాయల వరకు చంధా పంపేవారు. దైవ నిర్ణయము ప్రకారము పలు తప్పుడు నిర్ణయములు తీసుకొనిరి.( అనగా వ్యాపార విషయంలో వారు కొన్నితప్పుడు నిర్ణయాలు తీసుకొనిరి,) అందువలన వలన వారి వ్యాపారము పూర్తిగా దిగజారి పోయెను. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఈ క్రింది దైవ వాణి వారిని గూర్చి యే అందినది.

ఖాదిర్ హై వో బార్గాహ్, జో టూటా కామ్ బనాదే, – బనా బనాయా తోఢ్‌దే కోయి ఉస్‌కా బేద్‌నా పావే

అనగా విచ్చినమైన కార్యము మంచిగా చేయు సర్వశక్తివంతుడు అల్లాహ్‌యే,– శ్రేష్ఠమైన కార్యమును విఛ్చిన్నము చేయును ఎవరు అతని రహస్యమును తెలసుకోలెరు.

ఈ దైవ వాణి అందినప్పుడు సేఠ్ గారి వ్యాపారము మెరుగు అవునని అందరి ఆలోచనలు మొదటి పంక్తి ఖాదిర్ హై వో బార్గాహ్, జో టూటా కామ్ బనాదే, వైపే వెళ్ళినది. అందువలనే సేఠ్ గారి వ్యాపారము మరల చక్కదిద్దుకొనును అనే అర్ధం చేసుకొనిరి. కాని రెండవ పంక్తి బనా బనాయా తోఢ్‌దే కోయి ఉస్‌కా బేద్‌నా పావే వైపు అనగామెదట కార్యము చక్కదిద్దుకొనును. తరువాత విఛ్చిన్నమగుననే రెండవ వరస గూర్చి ఎవరు ఆలోచించలేదు.పైగా దీనిని ఒక సాధారణ సిద్ధాంతముగా భావించిరి.సేఠ్ గారి వ్యాపారము దిగజారి పోయిన తరువాతరెండు మూడు సంవత్సరములలో పరిస్థితులు చక్కదిద్దుకొనెను. (ఈ దైవవాణి అందిన తరువాత వ్యాపారము మరల మెరుగు పడెను. మంచి స్థితి ఏర్పడెను.) కాని (రెండవ సారి) మరల దిగాజారిపోయెను. ఎంత వరకు దిగజారెననగా కొన్ని సార్లు ఆహారము కొరకు కూడ వారి వద్ద ఏమియు ఉ ండేడిది కాదు. ఒక రోజు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు విచిత్ర పద్దతిలో వారిని గూర్చి ఇట్లు ప్రస్థావించిరి: సేఠ్ అబ్దుర్రహ్మాన్ హాజీ అల్లాహ్ రక్కా గారి వినమ్రత ఎంత గొప్ప స్థాయికి చేరుకున్నదనగా. వారు ఇప్పుడు ఐదు వందల రూపాయలను పంపిరి. ( ఏవరి వద్ద నుండో రూపాయలు వచ్చిన సందర్భమున ఈ విషయంను ప్రస్థావించిరి.) వారి కష్టములను చూసి ఏవరో ఒక మిత్రుడు మరల వ్యాపారము ప్రారంభించ గలరని లేదా స్టీల్ దుకాణం ప్రారంభించగలరని వారికి ఒక మిత్రుడు రెండు, మూడు వేల రూపాయలు ఇచ్చిరి. వాటిలో నుండి ఐదు వందల రూపాయలను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి పంపుచు వారిట్లు వ్రాసిరి: చాలా కాలం నుండి నేను చంధా పంపలేక పోయినాను, అల్లాహ్ తాలా నాకు కొంత నగదు పంపినప్పుడు దీనిలో నుండి కొంతైన ధర్మము కొరకు ఇవ్వకపోవడాన్ని నా అభిమానం భరించలేదు. సారాంశము ఏమనగా ధర్మ సేవార్ధం వారిలో గొప్ప వినమ్రత యుండెడిది.

(ఖుత్‌బాతే మహమూద్ సంపుటి3, పుట 542)

వారి ఆర్థిక పరమైన త్యాగాలు ఎంత స్వఛ్ఛమైనవో అనగా ఏవిధముగా చందాలు చెల్లించేవారు,ొకవేళ చందాలు చెల్లించలేని స్థితి ఏర్పడినట్లయితే వారిలో ఏంతటి ఆవేధన ఉండేది, వారి సాధారణ పరిస్థితి ఏమిటి? ఆ ఆవేధనను వారు ఇతరులో ఏవిధముగా తెల్పేవారు అనే విషయాలను గూర్చి హ్రజత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు వారి వివరములన్నియు మరొక చోట ఇలా తెల్పిరి: వారి ఆర్థిక పరిస్థితి చాలా దిగజారిన సమయంలో పైన తెల్పినట్లు కొన్ని సందర్బాలలో తినడానికి కూడ డబ్బులు ఉండేవి కావు. కొందరు స్నేహితులు వారికి సహాయం చేసేవారు. ఒక రోజు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఒక అహ్మదియేతరుని నుండి మనియార్డరు వచ్చినది. అందులో అతను : సేఠ్ అబ్దుర్రహ్మాన్ నాకు చాలా మంచి మిత్రులు. వారిపై నాకు చాలా మంచి ఉ ద్దేశము గలదు, నేను వారిని సత్పుర్షునిగా భావించుకుంటిని. అందుకే నేను వారి అభిమానిని, (ఇలా అహ్మదియేతరుడు వ్రాస్తున్నారు) ఒక రోజు నేను వారిని చాలా ఉధాసీన స్థితిలో చూసితిని. అందుకు గల కారణం ఏమిటని తెలసుకోగా నా వద్ద రూపాయలు ఉన్నప్పుడు నేను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిదికి ధార్మిక సేవకై చందా పంపేవాడిని, కాని ఇప్పుడు నేను పంపలేక పోవుచున్నాను. (ఇలా అహ్మదియేతరుడు వ్రాస్తున్నారు) వారి ఈ భావన నా హృదయంపై చాలా ప్రభావంను చూపినది. అందుకే ప్రతి నెల నేను మీ సన్నిదికి రెండు, మూడు వందల రూపాయలు పంపించాలని ఒట్టు వేసుకున్నాను, అని వ్రాసిరి. ఆ విధముగా ఆ అహ్మదియేతరుడు రూపాయలు పంపించ సాగెను.(హ్రజత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు మరల ఇలా తెల్పిరి) ఒకరోజు సేఠ్ గారి నుండి బహుశా రెండు, మూడు వందల రూసాయల మనియార్డర్ వచ్చినది. ఆ మనియార్డర్ ను చూడగానే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇది సేఠ్ గారి మనియార్డర్, వారి ఆర్దిక సరిస్థితి చాలా ధీనంగా ఉన్నది,

| హదీస్ వాఖ్యములు | “ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను’’ |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

మరి ఈ మనియార్డర్ ఎలా పంపినారు అని ఆశ్చర్యపోయిరి. తదుపరి వారి నుండి ఒక లేఖ వచ్చెను. అందులో "నేను అప్పుల భారిన పడినాను, ఆ అప్పును తీర్చుటకై నా స్నేహితుని వద్ద నుండి కొంత ధనాన్ని తీసుకొంటిని, ఇంతలో మీ సన్నిధిలో కూడ కొద్ది మొత్తమును పంపినచో బాగుండునని పించినది. అందుకే కొద్ది ధనంతో అప్పు తీర్చినాను, మరి కొద్ది ధనాన్ని మీ సన్నిధికి పంపుచున్నాను అని వ్రాసిరి. ( సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 23, పుట 402) ఇది వారిలో గల స్వచ్ఛత, వినమ్రత, త్యాగ స్ఫూర్తి,

మరో చోట హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంను వర్ణించుచు వారు ఏవిధముగా వారి ప్రకటణ తరువాత మసీహ్ మౌవూద్ అయినరు. ఏ విధముగా వారు సందేశహరులు, ప్రవక్తగా ప్రకటించుకొన్నారు, ఏదేని తమ స్వంత సామర్థ్యము వలన గాకుండ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వంలో వారికి ఈ స్థాయి ఎలా లభించెను. అయినను ముస్లింలలోని అధికులు వారిని ఎందుకు వ్యతిరేకించిరి. నేటికి మనము దీనినే చూస్తున్నాము. అను పలు అంశంల గార్చి ఇలా వ్రాసిరి: వారు సర్వ ధర్మములకు చాలెంజ్ ఇచ్చినందున క్రైస్తవులు, హిందువులు వారికి విరోదులైరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని అవమానించుటకు అనేక ప్రయత్నములు చేయబడినవి. వారిపై వాజ్యములు మోపబడినవి. ఎంతగా అనగా మూడు మూడు నెలలు ప్రభుత్వ సెలవులు తప్ప వరసగా అనేక గంటలు న్యాస్థానవలో వారు నిలబడి వచ్చెది. ఒకరోజు న్యాయమూర్తి తమ శత్రుత్వం వలన మంచినీరు త్రాగుటకు కూడ అనుమతించలేదు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు ఇట్లనిరి: నేడు మనము ఈ విషయమును మరచి పోయినాము. కాని ఆ కాల విధేయుల కొరకు ఇది ఒక పెద్ద పరీక్షగా మారెను. చక్రవర్తులు నీ వస్త్రముల నుండి శుభములను అన్వేషించుదురు. నిన్ను విశ్వసించని వారు ప్రపంచములో అల్పజాతులుగా మారెదరని ఒకవైపు వారు అల్లాహ్ తాలా వాగ్దానమును వినుచుండిరి. మరో వైపు ఇట్లు చూచుచుండిరి. నాలుగు, ఐదు వందల సామాన్య వేతనము పొందే ఒక హైందవ న్యాయమూర్తి వారిని నిలబెట్టించుకొని మంచినీరు కూడ త్రాగుటకు అనుమతించడం లేదు. తుదకు నిలబడి, నిలబడి వారి కళ్ళు తిరిగేవి, మరియు వారి కాళ్ళు అలసిపోయేవి, అల్లాహ్ తాలా ఇంతటి గొప్పవాగ్దానములు చేసె వ్యక్తి ఇతడేనా అని బలహీన విశ్వాసులు ఆశ్చర్యపడేవారు కావచ్చును. అనగా ఇవి కూడ పరీక్షలే. కొందరికి ఇది పరీక్ష సమయం అనిపించగా మరి కొందరికి వారి విశ్వాసపు ఆవశ్యకతగా భావించుకొనుచుండిరి, ఆ భావన వలన వారు శత్రువుల ప్రాణాలను సైతం తీయదల్చిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు మరల ఇట్లనిరి: నాకు నేటికి ఆ దృశ్యం గుర్తున్నది. ఆరోజు ఒక తీర్మానము వినిపించబడే రోజు. ఆ రోజులలోనే మన జమాఅత్ మిత్రులలో ఒకరు ప్రొఫెసర్ అని పిలువబడు చుండిరి. వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించక పూర్వం కార్డ్సు ఆడేవారు, అందులో వారికి చాలా ప్రావీణ్యత గలదు. చాలా తెలవి గలవారు. ఆ కార్డ్సు ఆట ద్వారా నెలకు కనీసం నాలుగు, ఐదు వందల రూపాయలు సంపాధించేవారు. కాని వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత ఆ ఆటను వదిలి వేసిరి. ( అహ్మదియులకు ఇది కూడ ఒక గుణపాఠం- పూర్వం ఆట ఆడే అలవాటు ఉన్నను, అహ్మదియుడైన తరువాత వదిలి వేసిరి) చిన్న పాటి కొట్టుతో జీవనం కొనసాగించు చుండిరి. వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పట్ల చాలా అభిమానం ఉండేది. అందువలనే వారు పేదరకమును కూడ చాలా సంతృప్తిగా భరించుచుండిరి. వారి స్వచ్ఛతకు గల ఒక ఉదా॥నను నేను మీకు వినిపించెదను అని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ఇలా వినిపించ సాగిరి: వీరు లాహోరు వెళ్ళి అచట ఒక దుఖానంను నడపసాగిరి, వచ్చిన కొనుగోలుదారులకు ప్రచారం చేసేవారు, ఒకవేళ కొనుగోలు దారులలో ఎవరైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని గూర్చి చెడుగా మాట్లడినచో వారితో గొడవపడేవారు, ఒకరోజు ఖ్వాజా కమాలొద్దీన్ గారు ఈ విషయంపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మొరపెట్టుకొనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ప్రేమతో ప్రొఫెసర్ గారు మనకొరకు సన్నితత్వంను ఎంచుకొనుము అనే ఆజ్ఞాగలదు, మరియు ఇదియే అల్లాహ్ తాలా బోధన అని నచ్చజెప్పసాగిరి. ఒకవైపు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నచ్చజెప్పుచుండగా, మరో వైపు ప్రొఫెసర్ గారి ముఖం కోపంతో రగిలిపోసాగినది. గౌరవం వలన మధ్యలో మాట్లడలేదు కాని అంత వినిన తరువాత నేను ఈ హితోపదేశముపై ఆచరించలేనని సమాధానం ఇచ్చెను, మరల మీ పూజ్యులను అనగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని ఎవ్వరైన ఏదైన అనినచో మీరు ముబాహిల ( ఒకరి కొరకు మరొకరు శాపం పెట్టుట) కు సిద్ధమవుతుంటారు, మరియు పుస్తకములు వ్రాస్తుంటారు. కాని మా పూజ్యులను ఇతరులు తిట్టుచున్నా మేము నిశబ్ధమును పాటించాలా? అని అడిగిరి. (హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు ఇలా పలితమును తీసిరి) చూడడానికి ఇది అగౌరవపర్చు విధానమే అయినను దీని ద్వారా వారి ప్రేమ బహిర్గతము అవుచున్నది. (మొత్తమునకు కేసును గూర్చి వివరించుచుంటిని -న్యామూర్తి తీర్పును వినిపించే రోజు) తీర్మానం వినిపించే సమయం వచ్చినప్పుడు న్యాయమూర్తి తప్పక శిక్ష విధించునని ప్రజలకు నమ్మకం ఉండెను. ఖైది చేయు తీర్మానం వినిపించుననుటలో కూడ ఏ మాత్రం అనుమానం లేకుండెను, మరోవైపు స్వచ్ఛతగల అహ్మదియులలో వారిని ఖైది చేయు తీర్మానం వినిపిస్తారని ఒక్క క్షణం కూడ ఊహించుకోలేక పోయిరి. ఆరోజు న్యాయస్థానం వద్ద భద్రత బలగాలను అధికంగా మోహరించిరి, బందోబస్తు ఎక్కువగా యుండెను . అనగా పోలిసులు అధికంగా యుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం న్యాయస్థానంలోనికి వెళ్ళినప్పుడు మిత్రులు ప్రొఫెసర్ గారిని బయటయే నిలిపిరి. ఎందుకనగా వారు ఉద్రేకమైన స్వభావికులై యుండిరి. ప్రొఫెసర్ గారికి ఒక పెద్ద రాయిని ఒక వృక్షము క్రింద దాచిపెట్టి యుండిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు ఇట్లనిరి. ఒక పిచ్చి వాని వలె రోధించుచు, అరుపులు వేయుచు, ఒక్క సారిగా ఆవృక్షము వైపు వారు పరుగెత్తి రాయిని తీసుకొని వేగంగా న్యాయస్థానం వైపు పరుగెత్తిరి. జమాఅత్ సభ్యులు వారిని అడ్డుకొనక పోయినచో వారు న్యామూర్తి తల పగులగొట్టెవారు. న్యాయ మూర్తి తప్పక శిక్షించునని వారు భావించిరి. ఈ ఆలోచన ప్రభావం వలనే వారు కొట్టుటకు సంకల్పించిరి.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్‌సంపుటి45, పుట66-67)

ఇటువంటి స్థితులలో కొందరి ప్రతి స్పందన ఈ విధముగానే యుండును. బలహీన విశ్వాసులు ధర్మభ్రష్టులగుదురు. విధేయుల విశ్వాసము పెరుగును. కాని అధికభావములు గలవారు ప్రొఫెసర్ గారివలె ప్రభావితమై , క్రోధోద్రిక్తులైతే తామే స్వయంగా ప్రతీకారం తీర్చుకునే అలోచన కల్గిన వారు కూడ యుందురు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధన, శిక్షణ మనకు ఆదర్శము, ఒక ప్రణాళిక, మనము సధా ఓర్పు, సహనంతో పని చేయాలని గుర్తుంచుకోవలెయును. నేడు కూడ ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. కాని అంతిమ పలితము అల్లాహ్ తాలా తెల్పిన విధముగా వెలుడును.(ఇన్షా అల్లాహ్) సహనం, దు:ఆతో పని చేసినవారు దీని దృశ్యములను తిలకరించుదురు.(ఇన్షా అల్లాహ్ )

కొన్ని రోజుల గూర్చి కొందరిలో అనుమానం ఉంటుంది ఆరోజు మంచిది కాదు, ఈ రోజు మంచిది అని అంటూంటారు, ఏరోజు ప్రయాణం చేయాలి ఏ రోజు ప్రయాణం చేయకూడదు అని చూసుకొంటు ఉంటారు, కొందరు ఈ విషయంపై ప్రశ్నలు వేస్తుంటారు, నన్ను కూడ ప్రశ్నిస్తుంటారు. కొన్ని సందర్భాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు లేదా హజ్రత్ అమ్మాజాన్ గారు సూచించినట్లు చెబుతుంటారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) హజ్రత్ అమ్మాజాన్ సూచనను గూర్చి ఇలా తెల్పిరి: హజ్రత్ అమ్మాజాన్ గారు వారి ఏదో ఒక స్వప్నం వలన లేదా వారిలో గల సంకోచం వలన మంగళవారం నన్ను ఎక్కడికి వెళనిచ్చేది కాదు. ఇది తల్లి ప్రేమ కావున హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు ఆ విషయంను వ్రాసిరి. వాస్తవానికి రోజుకు ఏ మాత్రం ప్రత్యేకత లేదు. అదేవిధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సూచన విషయంను కూడ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు వివరించరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు ఇలా తెల్పిరి: నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సూచన వలన మంగళవారము మంచిది కాదని చెప్పినట్లు ఏవరో ఒకరు నాతోనే అన్నారు. చెప్పేవారు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారితో ఎలా చెప్పారనగా: మీరే ఏదో కార్యక్రమములో మంగళవారమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి దైవవాణి అందినది. లేదా ఏదైన

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 15, JUL 2021 Issue No. 28.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

మరో విషయం వలన వారు( అలైహిస్సలాం గారు) ఆ రోజును ఇష్టపడేవారు కాదని తెల్పిరనిరి. అందుకు హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు నేను ఒక ఉల్లేఖనంను విశదీకరించితిని కాని మంగవారము మంచిది కాదని ఎక్కడ అనలేదు అని సమాధానం ఇచ్చిరి. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వైపు ఇలాంటి ఒక ఉల్లేఖనం చెప్పబడడం జరుగుతుంది. అందుకొరకే ఒకవేళ ఆ ఉల్లేఖనంను సరైనదేనని నమ్మినచో దాని అర్థం ఏమనగా మంగళవారము వారి మరణం ఆసన్నమవ వలసినది కావున వారు ఆ రోజును ఇష్టపడేవారు కాదు. అయిన ఇది కేవలం వారి జీవితంకు సంబంధించినది దీనిని ఇతరులు ఎందుకు సాగదీసి మంగళవారము మంచిది కాదని ప్రచారం చేయుచున్నారు. వాస్తవానికి అల్లాహ్ నుండి ఏదైతే వస్తుందో దానిని చెడు అని అనడం మూర్ఖత్వం అవుతుంది. మిగిలినది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వైపు చూపబడే ఉల్లెఖనం, అది నిజమైనప్పటికి చేడు దినము అనగా కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మరణం మంగళవారము సంభవించినందన మంగళవారము వారికొరకు మంచిది కాదనిరి. వాస్తవానికి అల్లాహ్ తాలాయే స్వయంగా రోజలన్నింటిలో తన గుణాల శుభములను నింపినప్పుడు ఒక రోజు మంచిది, మరో రోజు చెడ్డదని ఎలా అనబడుతాయి. ఇలాంటి వాస్తవాల ముందు ఏదేని వ్యతిరేఖ ఉల్లేఖనం లభించినచో అప్పుడు కేవలం ఉల్లేఖుని అర్ధరహితముగా భావించాలే కాని అలాంటి ఉల్లేఖనమును అంగీకరించకూడదు. లేదా మనమందరం మానవులమైనందున కొన్నిఅపోహల వలన కిందరికి కొన్ని రోజులు కలసి రావని భావిస్తారు, అదే విధముగా ఏదో ముఖ్య కార్యనిర్వాహణ తలపెట్ట దల్చినప్పుడు ఏదో ఆటంకం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి కలిగి ఉండ వచ్చును.అది మంగళవారమై ఉండవచ్చును. అందుకే వారు ఆ సమయంలో ఆరోజు పట్ల అసంతృప్తి వ్యక్తపర్చ వచ్చును. ఇది మానవ నైజం. ఇందులో అశ్చర్యపడ వలసిన అవసరం లేదు. దీనిని ఉల్లేఖనంగా వ్యాపింప జేయనవసరం లేదు. ఈ విషయంలో చివరి నిర్ణయం ఏమిటనగా ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వ్యక్తి గతమైన విషయం, లేదా ఉల్లేఖుని అర్ధరహిత ఫలితమని భావించెదము. ఇక సమస్య పరంగా చూసినచో అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలో రోజులన్ని శుభప్రధమైనవని తెల్పడం జరిగినది. కాని ముస్లింలు మాత్రం దుర్బుద్ధితో ఒక్కొక్క రోజును ఒక్కొక్క కారణంతో చెడ్డవిగా నిర్ణయిస్తు చివరికి వారు సంపూర్ణముగా చెడ్డవారైపోయారు, అంధాకారంలో చిక్కుకున్నారు. (సేకరణ : అల్ ఫజల్ 21 సెప్టెంబర్ 1960,పుట2-3, సంపుటి14&49, సంఖ్య217)

కొందరు అవసరమును మించి చాలా విధేయతను ప్రదర్శిస్తుంటారు, మరి కొందరు అనవసరంగా కోపమును ప్రదర్శిస్తుంటారు, వీరు ఇరువురు కలసినచో జరుగు పరిణామమం ఎలా ఉండునో తెలుపే ఒక సంఘటణను హజ్రత్ మస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు ఇలా తెల్ప సాగిరి: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలో పేషావర్ నివాస్థతులైన హాఫిజ్ ముహమ్మద్ గారు ఉండేవారు. వారు ఖుర్ఆన్ హాఫిజ్‌లు, చాలా ఉద్రేక స్వభావం గల అహ్మదీయులు, నాకు గుర్తున్నంత వరకు వారు అహ్‌లే హదీస్ వర్గము నుండి వచ్చినవారు, ఎందుకనగా వారి నిర్ణయాలు కఠినంగా ఉండేవి. అతను ఒకసారి జల్సా కొరకు ఖాదియాన్ వచ్చిరి, జల్సా తదుపరి తిరుగు ప్రయాణంలో దైవఉ క్రోశం అనే ఆంశంపై సంభాషణ కొనసాగుచుండెను. అల్లాహ్ తాలా ఘనత గలవాడు, మనము చాలా హీనులము, దేవుడు మన నమాజ్‌లను స్వీకరిస్తాడో, లేదో, మన ఉపవాస దీక్షలకు ప్రతి ఫలములు ఇస్తాడో,లేడో, మన హజ్ వలన మన పాపముల నుండి మనలను కాపాడుతాడో లేదో అని ప్రయాణికులలో ఒకరు తన అనుమానం వెల్లబుచ్చిరి. ఇంతలో మరో వ్యక్తి అసలు నేను విశ్వాసినా, కాదా, అనే అనుమానం నాకు కల్గుతుందని వారి ఆలోచనను తెల్పెను. ఇంతలో ఒక మూలకు కూర్చోని వారి సంభాషణంతయు విన్న తరువాత హాఫిజ్ హుహ్మద్ గారు ఏమిటి వీరు విశ్వాసులు కాదా? అని ప్రశ్నించిరి, అందుకు నేను విశ్వాసినని ఖచ్చితంగా చెప్పలేను అని ఆ వ్యక్తి సమాధానం ఇచ్చెను. అందుకు హాఫిజ్ ముహమ్మద్ గారు అలా అయినచో నేటి నుండి నేను మీ వెనుకాల నమాజ్ సల్పను అని తెల్పిరి. అందకు తోటి ప్రయాణికులు అలా ఎందుకు అలోచించుచున్నావు. వాస్తవానికి విశ్వాసపు స్థాయి చాలా గొప్పది, మనము విశ్వాసులమని మనమే ఏలా నిర్ధారించుకోగలము అని బదులిచ్చిరి. అందుకు హాఫిజ్ గారు అలాగైనచోమీకు మీరే విశ్వాసులవొా, కాదో, అని అనుమానించుకొంటున్న ప్పుడునేను మీ వెనుక ఎలా నమాజ్ సల్పను. అందుకే నేటి నుండి నేను మీలో ఎవరి వెనుక నమాజ్ సల్పను అని ఖరాఖండిగా చెప్పిరి. మొత్తమునకు అందరు పేషావర్ చేరుకొనిరి, కాని హాఫిజ్ గారు వారి వెనుక నమాజ్ సల్పుటను వదిలిరి. ఈ విషయమై ప్రశ్నించగా మొదటి సమాధానంనే ఇవ్వసాగిరి. ఇలా ఈ గొడవ పెద్దదై చవరికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిదికి చేరగా, హుజార్ గారు హాఫిజ్ గారు చెబుతున్నది వాస్తవమే, కాని వారు అన్యారాధనలు చేయడం లేనందున వారి వెనుక నమాజ్‌ను సల్పడం వదిలి హాఫిజ్ గారుకూడ పొరపాటు చేసిరనిరి. మన జమాఅత్ సభ్యులు ఒకరి పట్ల మరొకరు సద్భావన కల్గి యుండవలెను. ఇక ప్రయత్న విషయానికి వచ్చినచో మానవులందరు సత్కర్యాములలో ఇతరులకంటే ముందుండుటకు తప్పకుండ ప్రయత్నమును కొనసాగించ వలెను. కాని విశ్వాసిని కాను అని నిరాకరించుట కూడ మంచి పద్ధతి కాదు.

( అల్లాహ్‌తో అనుబంధము-అన్వారుల్ ఉలూమ్, సంపుటి23, పుట 144-145)

ఈ వేసవి కాలంలో పాశ్చాత్య దేశాలలో వివస్త్రతులే అధికముగా కనిపించెదరు. వాస్తవానికి అల్లాహ్ తాలా వస్త్రములనే సౌంధర్యంనకు మూలం అని తెల్పెను.కాని నేటి మన సమాజంలో వివస్త్రతనే ప్యాషన్‌గా భావించుకోవడం జరుగుతున్నది. ఈ ప్యాషన్ ప్రభావం ఎంతగా వ్యాపించినదనగా గత కొద్ది రోజుల క్రితం ఒక వార్త పత్రికలో ఏదో ప్రదేశములో కొందరు ముసల్మాన్ అమ్మాయిలు సైకిల్ ప్రయాణం చేయుచుండగా వేసవి ఉక్కబోత ఎక్కువడం వలన వారి దుస్తువులను విప్పినట్లు ప్రచురించడం జరిగినది. అనగా ముసల్మానులు కూడ శరీర సౌంధర్యమును కాపాడు దుస్తువులను విప్పుటలో ఎలాంటి తప్పులేదని భావించే రోజులు వచ్చాయని అర్ధమవుతుంది. కనీసం సిగ్గు వలనైన ఈ లాంటి చర్యలను తప్పుగా భావించిన రోజులు గతంలో ఉండేవి. హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారి సమయంలో నేడు గల ఈ వివస్త్రతలో కనీసం 70%లేదా80% తక్కువగా ఉండేది. అయినను ఆ కాలం నాటి ఒక ప్రముఖ ఆంగ్లేయ చిత్రలేఖకుని మహిళల నుద్దేశించి వ్రాసిన వ్యాసమును గూర్చి హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు ప్రస్థావించిరి: వారు ( చిత్రలేఖుడు) ఇలా వ్రాసిరి, నేటి సమజాంలో పాశ్యాత్య దేశపు మహిళలు తమ శరీర ప్రదర్శన కొరకు చాలా సంసిద్ధత చూపిస్తున్నారు, నేను( చిత్రలేఖుడు) ఒక చిత్ర లేఖునిగా మహిళల, పురుషుల నగ్న శరీరాలను ఇతరుల కన్న అధికంగా చూచుటకు అలవాటు పడిపోయాను. అందుకోసమే నేను ఒక ప్రావీణ్యత గల కళాకారుడిగా సూచించుచున్న విషయం ఏమనగా నగ్న శరీరము సౌంధర్యాన్ని పెంచకపోగా కొన్ని సందర్భాలలో అట్టి మహిళలు పురుషుల దృష్ఠిలో దిగజారి పోయినవారి సంఖ్యలో చేరెదరు, అందువలనే ఒకవేళ ఏ మహిళ అయిన తన సౌంధర్యాన్ని పొగిడించుకోవడం కొరకు నగ్నత్వాన్ని ప్రదర్శించినచో అది అనేక సందర్భాలలో పొగుడుటకు బదులు అసహించుకొనుటకు కారణమగును.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz